# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక



తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

ఫిబ్రవరి-2022
వెల: రూ.20


ప్రేమికుల రోజు
ప్రేమలు



**8 కథలు...**

**68 కార్టూన్లు...**

**6 పోటీలు...**



# తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం 2022 సందర్భంగా
# కార్టూన్ పోటీలు



**శ్రీ తలిశెట్టిరామారావు జయంతి మే,20.**
**తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం** సందర్భంగా
డా॥ కె.వి.రమణగారి ఆశీస్సులతో హాస్యానందం నిర్వహిస్తున్న
ఈ కార్టూన్ పోటీలో మన కార్టూనిస్ట్‌లు పాల్గొని
విజయవంతం చేయాలని కోరుతూ...

| | | |
|---|---|---|
| మొదటి బహుమతి | - ₹ **10,000/-** | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| రెండవ బహుమతి | - ₹ **6,000/-** | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| మూడవ బహుమతి | - ₹ **4,000/-** | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| విశిష్ట బహుమతులు (20) | - ₹ **1,000/-** | + ప్రశంసా పత్రం |

## బాపురమణ కార్టూన్ పురస్కారం-2022

2021 జనవరి నుండి 2022 జనవరి దాకా ఏ మీడియాలో నైనా మీరు వేసిన కార్టూన్లోంచి మీకు బాగా నచ్చిన కార్టూన్ ఒక్కటంటే ఒక్కటి పంపిస్తే వాటిల్లో ఒక దానికి బాపు రమణ పురస్కారం ఇస్తూ సన్మానించాలని నిర్ణయించాం!

**8000 రూపాయల పురస్కారం**తో పాటు...
ప్రశంసా పత్రం, సత్కారం.

## శేఖర్ అవార్డు- 2022




ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ శేఖర్ పేరిట శేఖర్ అవార్డు 2022 కార్టూన్ పోటీకి **'ఆల్ లైన్స్...'ఆన్‌లైన్'** అనే అంశంతో కార్టూన్లు ఆహ్వానిస్తున్నాం!

**10,000 రూపాయల పురస్కారం**తో పాటు ప్రశంసాపత్రం, మెమెంటో.



బాపురమణ అకాడమీ,
ఆత్రేయపురం-హైదరాబాద్ వారు
ప్రముఖ కార్టూనిస్ట్
కుమారి రాగతి పండరి
జ్ఞాపకార్థం ఓ మహిళా కార్టూనిస్ట్‌కి
**కుమారి రాగతి పండరి పురస్కారం**
అందజేస్తున్నారు.
వివరాలు హాస్యానందం
మే2022 సంచికలో..

**కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 2022, 1, ఏప్రియల్**

కార్టూన్లు ఈ కింది మెయిల్‌కి పంపవలెను.
**hasyanandampoteelu@gmail.com**

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

ఫిబ్రవరి-2022

19వ సంవత్సరం

212 వ సంచిక

నవ్వుకు కారణం
ఆనందం!

**Publisher& Editor-**
**Ramu.P**

**Full Pillar :**
Bnim

**Cartoon Feature Editor:**
Bachi

**D.T.P:**
P. Ramalakshmi, 9440304993

**Digital Media Director:** Suryatoons.com
Surya

**Well Wishers:**
Dr.K.V.Ramanachary, (I.A.S.Retd)
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy

**Prize Sponsers**
K.V.V.Satyanarayana,
Cartonist A.V.M
VisweswaraRao
Cartonist JSR
K.Sundaresayya&
Satyavathi
Kavoori Srinivas
Cartonist Nagisetty
CartonistT.R.Babu

**Creative Team**
Dayakar
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Krishna
GopalKrishna
Venkat
Ramsheshu
Sangram
Nagisetty

సంవత్సర చందా-రూ.300/-
(పోస్టల్ చార్జీలతో)

2 సంవత్సరాల చందా-రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

జీవిత చందా- రూ.5000/-లు



ముఖచిత్రం:
రకూల్ ప్రీత్‌సింగ్
కార్టూన్:
శర్మ

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
**Ph : 9849630637**

email:
hasyanandam.mag@gmail.com
web:
www. hasyanandam

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad.
Cell. 9666680857.

గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...

## కథలు...



| | | |
|---|---|---|
| పరిమళతో ప్రేమికుల రోజు | -నల్లపాటి సురేంద్ర | -14 |
| మౌనంగా మంచి నిర్ణయం | -బొందల నాగేశ్వరరావు | -18 |
| కాశెమ్మ కొడుకు | -ఆర్.సి.కృష్ణస్వామి రాజు | -20 |
| వీరబాబు-వీడియో షూటింగ్ | -గంద్రకోట సూర్యనారాయణ శర్మ | -28 |
| మయూరి-మన్మథరావు | -శ్రీమతి వరలక్ష్మి గున్నయాచారి | -36 |
| బారుబలి | -బుద్ధవరపు కామేశ్వరరావు | -42 |
| నా పాట పంచామృతం | -పరిమళ కళ్యాణ్ | -48 |



## శీర్షికలు



| | | |
|---|---|---|
| ప్రోత్సాహక బహుమతులు | | -6 |
| 'పన్'చదార చిలుకలు | శంకరనారాయణ | -11 |
| నవ్వించే రాగాలు | ఎన్.పి.ఎస్.రావు, విట్టుబాబు | -12 |
| తర్కారావు కథలు | గంగాధర్ వడ్లమన్నాటి | -25 |
| ఫన్‌పంచ్ | గుండు సుదర్శన్ | -26 |
| మాటల్లేవ్... | | -34 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -40 |



## సీరియల్స్



| | | |
|---|---|---|
| ఇందు చందు-నవ్వులవిందు | కండ్లకుంట శరత్‌చంద్ర | -44 |



## ప్రత్యేకం




| | | |
|---|---|---|
| సేఫ్‌లవ్ | -గోపాలకృష్ణ | -10 |
| కరోనా కామెడీ | -జయదేవ్ | -39 |
| పుస్తకమహోత్సవంలో... | -దాస్ | -49 |
| దూరదృ(ష్టం)ష్టి | -దయాకర్ | -50 |



## గీతలో సామెత

Dr. Putheti






ముందు వచ్చిన చెవులకన్నా, వెనక వచ్చిన కొమ్ములు వాడి

## ఈ సంచికలో కార్టూనిస్టులు

- జయదేవ్
- సరసి
- ఏవీఎమ్
- గోపాలకృష్ణ
- డా॥ పూతేటి
- దయాకర్
- వర్మ
- రామ్‌శేషు
- వడ్డేపల్లి వెంకటేష్
- ప్రేమ్
- చక్రవర్తి
- డి.శంకర్
- భగవాన్
- అరుణ్
- టి.ఆర్.బాబు
- నానిబాబు
- నాగిశెట్టి
- ఎన్.ధీరజ
- ప్రసిద్ధ
- సునీల్
- కృష్ణ
- దొరశ్రీ
- శర్మ
- తోపల్లి ఆనంద్
- మోహన్ కుమార్
- జి.ఎస్.ఆర్.
- పూర్ణ
- కాశ్యప్
- పెండేల
- బుస్సామార్టిన్
- డేవిడ్
- సురేంద్ర
- జి.ఎస్.ఆర్
- శేషగిరి
- టి.భాస్కర్
- దాస్
- పద్మ
- రవిశర్మ
- సుధాకర్
- ప్రసాద్‌కాజ
- రంగాచారి
- శ్రీధర
- సీతారామ్
- కన్నాజీరావు
- అయ్యప్ప

## నేటి ప్రేమలు బిట్స్

కండ్లకుంట శరత్‌చంద్ర

### కార్టూన్ శీర్షికలు



| | | |
|---|---|---|
| గీతలో సామెత | -డా॥పూతేటి | -4 |
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -16 |
| నవ్వే ఆనందం | -గోపాలకృష్ణ | -22 |
| ఆన్‌లైన్ జిందగీ | -వడ్డేపల్లి వెంకటేష్ | -23 |
| మోకన్న | -ప్రేమ్ | -30 |
| లోకం తీరు | -కృష్ణ | -38 |

## హాయ్...సానందంగా...



**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... హాస్యప్రియులకు సన్నిహితులకు**
**హాస్యాభివందనాలు!**

**ప్రేమ!** కవుల కల్పనలో... మనుషుల భావాలలో... మనసుల స్పందనలో ఒక అనిర్వచనీయమైన అనుభూతి!

నేడు ఆ 'ప్రేమ' స్వరూపం మారిపోతున్నది. హైస్కూల్ పిల్లలే నేడు 'ప్రేమించుకుంటున్నాం' అంటూ వుంటే... ఆశ్చర్యమేస్తోంది!

'ముసుగు' (మొహాలకు గుడ్డలు కట్టుకుని) లో, తల్లిదండ్రులను మోసం చేస్తూ (అబద్ధాలు చెప్తూ)... విచ్చలవిడిగా తిరుగుతున్న నేటి యువతరం 'నాగరికత' అంటూ హద్దులు దాటుతున్న విధానం కచ్చితంగా 'ప్రేమ' మాత్రం కాదు!


'వేలంటైన్స్‌డే'.... ఆ రోజు ఏ సందర్భంగా కల్పించబడిందో చాలామందికి తెలీదు కానీ... అందంగా 'ప్రేమికుల దినం' అని పేరు పెట్టుకుని రోడ్లమీద, పార్కుల్లోనూ 'ప్రేమికులు' అనబడే వాళ్ళు ప్రవర్తిస్తున్న తీరుమాత్రం చాలా 'విపరీతం'గా వుంటున్నది. మనవి కాని 'ఈ దినాలు' జరుపుకుంటున్న మనకి... ఈ తరం ప్రేమలో ఎంతటి నిజాయితీ ఉందో... జరుగుతున్న సంఘటనలతో తెలుస్తూనే ఉంది. 'సుఖపడట'మనే తాత్కాలిక భ్రమలో... బాయ్‌ఫ్రెండో...గర్ల్‌ఫ్రెండో ఉండటం స్టేటస్ సింబల్‌గా భావించే 'ఈ' యువతరం భావాలు తప్పు! ఇద్దరి భావాలు కలిసి, ప్రేమించి, పెళ్ళి చేసుకుని విడిపోతున్న 'ఈ ప్రేమికుల్ని' చూస్తుంటే... వీరిది ప్రేమేనా అనే అనుమానం కలుగక మానదు! ఇలాంటివారి వల్లనే 'ప్రేమ' అనే పదానికి అర్థం మారిపోతోంది.

'ఆకర్షణ'కి 'ప్రేమ'కి తేడా తెలుసుకుని, నిజమైన ప్రేమని ఆస్వాదిస్తూ ఆ అందమైన 'అనుభూతి' ని బ్రతికిద్దాం!


అందరూ హాయిగా... ఆనందంగా... ఆరోగ్యంగా... ఉండాలని
కోరుకుంటూ.....

Ramu.P

## ఈ నెల ప్రోత్సాహక బహుమతులు




మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **కార్టూన్ ఇష్టులు శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.






మంచి కార్టూన్లు వేసే కార్టూనిస్ట్‌లను ప్రోత్సహకంగా **ప్రముఖ కార్టూనిస్టు శ్రీ ఏవీఎమ్‌గారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.








కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం** కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం-** ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు& ప్రశంసాపత్రం** **శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు** అందజేస్తున్నారు.

ఈ నెల పురస్కార గ్రహీత **–గోపాలకృష్ణ**






కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్.**
**(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)**
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి **ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**







కార్టూనిస్టులపై ప్రేమతో, వాత్సల్యంతో **శ్రీకుప్పచ్చి సుందరేశయ్య, శ్రీమతి సత్యవతి (కోవూరు) వార్లు** కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి **ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**






కార్టూన్ కళతో మనల్ని నవ్విస్తున్న కార్టూనిస్టులకు కృతజ్ఞతా పూర్వకంగా **శ్రీ కావూరి శ్రీనివాస్, సూరత్ గారు** వారి తండ్రిగారు **శ్రీ కావూరి లక్ష్మీకాంతం గారి స్మారకంగా** హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి **ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**






## రీసౌండ్



✦ **కె.మహేశ్వరి,ముంబై**

**జ**నవరి హాస్యానందంలో నటకిరిటీతో నవ్వులమరాఠి అంటూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారి ప్రశ్నలకు గుండు సుదర్శనం గారి సమాధానాలు బావున్నాయి. కొత్త సంవత్సరంలో సరికొత్తగా ఈ పేజీలు దర్శనమిచ్చాయి. ఇక మధ్య పేజీల్లో ఇచ్చిన 'చక్కెరకేళి' పోటీలో బహుమతులు పొందిన కార్టూన్లు, కవితలు షుగర్ వ్యాధి పట్ల అవగాహన కలిగించేటట్లు ఉన్నాయి. నవ్విస్తూనే ఇలాంటి ప్రయోగాలు చేయడం నిజంగా గొప్ప విషయం. ఈ పోటీలు నిర్వహించిన డాక్టర్‌గారికీ... హాస్యానందానికి అభినందనలు.

✦ **ఆర్.మల్లికార్జున, విశాఖపట్టణం**

**జ**నవరి హాస్యానందం ముఖచిత్రం ఆకర్షణీయంగా ఉంది. ఈ సంచికలో ప్రచురించిన మూడు కథలు, ఎనభై కార్టూన్లు వేటికవే నవ్వించడంలో సఫలీకృతమయ్యాయి. ఇక రాజేంద్రప్రసాద్ కొంటె ప్రశ్నలకు సుదర్శనం పంచ్ సమాధానాలు చాలా చాలా బావున్నాయి. ఇందులో వేసిన బొమ్మలు కూడా ముచ్చటగా ఉండి, పేజీలను అందంగా సంతరింపజేసాయి. సంగ్రామ్ గారికి అభినందనలు.

✦ **బి.కావేరిమణి,నెల్లూరు**

**జ**నవరి హాస్యానందంలో'హాయ్‌సానందంగా'లో చెప్పినట్లు ఒక పది నిముషాలు ముందుంటే ఎంత ప్రశాంతంగా పనులవుతాయో బాగా చెప్పారు. ఇండియన్ పంక్చువాలిటీ అనే అపప్రదను ఆపే పనిని మనతోనే మొదలెడదాం అనే మాట స్ఫూర్తిదాయకం! ఈ సంచికలో ప్రచురించిన 'చక్కెరకేళి' కార్టూన్లు, కవితలు, బావున్నాయి. హాస్యం, అపహాస్యం కాకుండా వెలువడుతున్న హాస్యానందంకు మా అభినందనలు.

✦ **బి.వి.రమణమూర్తి, ఆదోని**

**'చ**క్కెరకేళీ' కార్టూన్లు, కవితలు నవ్విస్తూనే ఆలోచింపజేసాయి. ప్రముఖ కార్టూనిస్ట్ భువన్, వారి అబ్బాయి వివాహం సందర్భంగా పోటీలు నిర్వహిస్తున్నందుకు వారికి అభినందనలు. హాస్యానందంలో ప్రతినెలా కనీసం రెండు పోటీలకైన ప్రకటనలుంటున్నాయి. ఇది మరే పత్రికకి దక్కని గౌరవం! హాస్యానందం పాఠకులైన మాకు గర్వకారణం! అలాగే ప్రతినెలా మంచి మంచి కార్టూన్లకు మీరు ఇస్తున్న పారితోషికాలు కార్టూనిస్టులకు ఎంతగానో ప్రోత్సాహకంగా ఉంటున్నాయి. ముమ్ముందు కూడా ఇదే స్ఫూర్తితో హాస్యానందం ముందుకు సాగాలని కోరుకుంటున్నాను.



# ముళ్లపూడి సింగిల్‌పేజీ హాస్యకథల పోటీ

ప్రఖ్యాత రచయిత ముళ్లపూడి వెంకటరమణగారి పుట్టిన్రోజు జూన్,28 సందర్భంగా సింగిల్ పేజీ హాస్య కథల పోటీ హాస్యానందం నిర్వహిస్తోంది. శ్రీ ఏ.వి.కృష్ణమూర్తి, సికింద్రాబాదు గారు సమర్పిస్తున్న ఈ పోటీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం!



## పది కథలకు వెయ్యి రూపాయలు చొప్పున పది బహుమతులు

✦ మీ కథలు రాత ప్రతిలో రెండు పేజీలకు మించకూడదు ✦ తెలుగుతనం ఉట్టిపడేలా కథలు ఉండాలి ✦ కొసమెరుపుకి ప్రాధాన్యం!

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ ఏప్రిల్ 20,2022.

కథలు ఈ మెయిల్‌కి పంపండి- hasyanandampoteelu@gmail.com

ఏప్రిల్ హాస్యానందం

లేడీస్ స్పెషల్

ఉగాది ప్రత్యేక సంచిక

తెలుగుపత్రిక చరిత్రలో మొట్ట మొదటిసారిగా మహిళలకై మాత్రమే ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో అత్యధికంగా పాల్గొని ఈ పోటీలను విజయవంతంచేయాలని కోరుతున్నాం!

## మినీ హాస్య కథల పోటీ

10 కథలకు వెయ్యి రూపాయలు చొప్పున 10 బహుమతులు

✦ మీ కథలు రాత ప్రతిలో రెండు పేజీలకు మించకూడదు.

✦ డి.టి.పి అయితే ఒక పేజీ మాత్రమే!

✦ హాస్య ప్రధాన కథలకు మొదటి ప్రాధాన్యం

✦ కొసమెరుపు రెండవ ప్రాధాన్యం!

## కార్టూన్ల పోటీ

20 కార్టూన్లకు 500 రూపాయలు చొప్పున 20 బహుమతులు

✦ నవ్వించే కార్టూన్‌కి మొదటి ప్రాధాన్యం.

✦ బాపుండే బొమ్మలు రెండవ ప్రాధాన్యం!

✦ కార్టూన్లు 300DPI లో స్కాన్ చేసి పంపాలి.



కథలు, కార్టూన్లు, మాకు చేరవలసిన ఆఖరు తేదీ- ఫిబ్రవరి 28,2022.

కథలు, కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపండి- hasyanandampoteelu@gmail.com

# సేఫ్ లవ్





# 'ఫన్'చదార చిలుకలు

'హాస్యబ్రహ్మ' డా॥ శంకరనారాయణ

*Cartoons: Ramseshu*



దుబార పెరిగితే వి'లాస్' కాలమే!



కాముకులు కోరుకునేవి–
'పరువు' ప్రతిష్టలు.



విజయగాథలు 'విన్'టేనే స్ఫూర్తి




పీకలదాక తాగితే పట్టపగలైనా
'చెమ్మ' చీకటే!



సినిమా హీరోలకు వచ్చేవి
పీడ' కలలు కావు, 'పేడ' కలలు!
సినిమా పోస్టర్లే అందుకు సాక్షి!



వినాశకాలే విపరీత బుద్ధిః




తాళింపులో కచ్చితంగా ఉండేది
'తాళి'



తిండీ తిప్పలు
ముందు వెనకాల తప్పవు!



పేరుకి కారడవి అందులోకి కారు
వెళ్లనే లేదు!



'మేట్'లతో కలిసి వెళ్ళేది
'మేట్'నీ షో!

# నవ్వించే రాగాలు

ఇంటింటి రామాయణం చిత్రంలోని
'మల్లెలు పూసే వెన్నెల కాసే' పాటకి పేరడీ

**-ఎన్.పి.ఎస్.రావు, న్యూజిలాండ్**



దోమలు మూగే... దురదలు రేగే ఈ రేయి బోరుగా...
తలుపులు మూసిక ఫ్యాన్ వేయి నన్ను కావగా...
**॥దోమలు మూగే..॥**

**చరణం 1:**

కసి కసి గా కరిచి ప్రాణము తీసినవే ఈ చెడు దోమలే...
నా...ఎడ చీడలై..
గుంపులు గుంపులుగా చెవిలో పాడినవే..ఈ పాడు గోలతో
నిదురే లేదులే..
చేతులకందుతున్న దోమలన్ని చంపుతానులే..
దోమలు లేని ప్లేసుందంటే ఈ ఇలను స్వర్గమే..
తలుపులు మూసిక ఫ్యాన్ వేయి నన్ను కావవే..
అబ్బా...............హా... అయ్యో...... **॥దోమలు మూగే..॥**

**చరణం 2:**

గోకుడు ఎక్కువై మంట గ మారినదే..కుట్టిన చోటునే ఎర్రగ
కందగా...
ఫ్యానే పెట్టినా...కదలక చెదరవులే...దోమతెర వాడితే ఈ
చెర వీడునా?.
అందిన దోమనింక చంపుతుంటే ఎంత హాయిలే...
దోమలు చంపే స్ప్రే ఒకటుంటే ..కావాలి ఇప్పుడే ...
తలుపులు మూసిక కొట్టాలి దాన్ని వెంటనే....
**॥దోమలు మూగే..॥**

# టీశతకం

**-విట్టుబాబు**

కార్యాలయమున గంటల
పర్యంతముఁ బనులఁ జేయుఁ బద్ధతిలోనన్
బర్యాయంబుల నినుఁ గొన
నిర్యాణమ్మొందు నిద్ర నిక్కముగా 'టీ' **17**

అక్కవొ చెల్లివొ యెదిరివొ
చక్కని కాఫీకి సఖివొ సహచరి వీవో
చిక్కని చుక్కవొ చిక్కిన
మక్కువతో సేదఁ దీర్చు మాధురివే 'టీ' **18**

ఉపవాసముననుఁ, వ్రతమున
నపవాదము రాదు నిన్ను నాస్వాదింపన్
కపటము నెఱుగవు తనువుకు
నుపకారము సేతువీవు నొద్దికగా 'టీ' **19**

వచ్చిన నతిథులు గీముకు
వచ్చిన నా బంధుమిత్ర పరివారములే
యిచ్చెదముగ వేడిగ నిను
రెచ్చిన సంతోషమందు లెక్కఱుగక 'టీ' **20**

చెడు నారోగ్యమటంచును
మడిఁ గట్టుకు దూరముండు మనుజులు నిన్నుం
గడిఁగొన నొకపరి తెలియును
మిడిమిడి తలపులని యెరిగి మెలగెదరే 'టీ' **21**

మలబద్ధకమనెడి జనులు
తెలవారకమున్నె లేచి తేటగ నిన్నే
జలమును గొని పిదపఁ గుడువఁ
జెలగుచుఁ దీర్చెదవె చింత జేజమ్మా 'టీ' **22**

మా వ్రాతలు మారుటకున్
జేవ్రాలును మార్చుకొను విచిత్రజనుల మౌ
రా! వ్రాలక బ్రతుకు నిలుప
టీ వ్రతమున్ దగును గదటె టీకృతి నో 'టీ' **23**

## హాస్యానందం సౌజన్యంతో




## కామెడీ కథ, కవిత, కార్టూన్ల పోటీలు

కార్టూనిస్ట్ **డా॥ భువన్,** వారి కుమారుడు **చి॥నూక హర్ష చైతన్య వివాహం చి॥సౌ॥ శ్రావ్యతో** త్వరలో జరగబోతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, వారి వివాహ ఘట్టానికి గుర్తుగా 'హాస్యానందం'తో కలసి అమితానందంతో **'ప్రేమ-పెళ్ళి-భార్యాభర్తలు'** అనే మూడు విభిన్నాంశాలపై **మూడు ప్రత్యేక పోటీలు** నిర్వహిస్తున్నారు. కవులూ, కార్టూనిస్టులూ, కథా రచయితలూ 'ప్రేమకు జిందాబాద్' అంటారో... 'పెళ్లా మజాకా' అంటారో... 'భార్యాభర్తల బంధం జన్మజన్మల జీడిపాకం సంబంధం' అంటారో - అది వారి యిష్టం. ఆ చెప్పేది మాత్రం నలుగురినీ నవ్వించేదిగా, హాయిగా, ఆహ్లాదంగా ఉంటే చాలు. బహుమతిని స్వంతం చేసుకోవచ్చు!

### కవితల పోటీ — అంశం: ప్రేమ


పూర్తి హాస్యం, వ్యంగ్యంతో కూడిన కవితలు మాత్రమే అర్హమైనవి. ఎట్టి పరిస్థితులలోనూ కవిత 30 లైన్లు దాటకూడదు

| | |
|---|---|
| ప్రథమ బహుమతి | -రూ. 2,000 |
| ద్వితీయ బహుమతి | -రూ. 1,000 |
| ప్రత్యేక బహుమతులు (5) | -రూ. 500 |

### కార్టూన్ల పోటీ — అంశం: పెళ్ళి

కాప్షన్‌లెస్ లేదా సింగిల్ కాప్షన్ కార్టూన్లకు మాత్రమే ప్రాధాన్యం. కార్టూన్ కచ్ఛితంగా నవ్వించేదిగా ఉండాలి!

| | |
|---|---|
| ప్రథమ బహుమతి | -రూ. 2,000 |
| ద్వితీయ బహుమతి | -రూ. 1,000 |
| ప్రత్యేక బహుమతులు (5) | -రూ. 500 |



**ఆఖరు తేది 5.3.2022**

### కథల పోటీ — అంశం: భార్యాభర్తలు

కథ పూర్తిగా హాస్యభరితంగా ఉండాలి.
వ్రాతలో రెండు పేజీలకు దాటకుండా ఉండాలి.

| | |
|---|---|
| ప్రథమ బహుమతి | -రూ. 2,000 |
| ద్వితీయ బహుమతి | -రూ. 1,000 |
| ప్రత్యేక బహుమతులు (5) | -రూ. 500 |

**మీ ఎంట్రీలు 'ఇ మెయిల్' కి పంపవలెను**

- ఏ పోటీకి ఏ 'అంశం' ఇచ్చామో... దానికి అందరూ కట్టుబడి ఉంటే మంచిది. అంశం మారితే బహుమతి చేజారుతుందనే విషయం మీకు తెలియనిది కాదు.
- పోటీలలో పాల్గొనే వాళ్ళందరూ తమ పాస్‌పోర్టు సైజు ఫోటో, ఐదు లైన్ల బయోడేటా, చిరునామా, ఫోన్ నెంబరు, బ్యాంక్ ఎకౌంట్ వివరాలు లేదా ఫోన్ పే నెంబరు తప్పనిసరిగా సమర్పించాలి.
- బహుమతి పొందిన కథలూ, కార్టూన్లు, కవితలతో హాస్యానందం మాసపత్రిక ప్రత్యేక అనుబంధ సంచిక (సప్లిమెంట్) వెలువడుతుంది. సాధారణ ప్రచురణకు ఎంపికైన రచనలు కొన్నింటికి సైతం ఈ అనుబంధంలో చోటు దక్కే అవకాశముంది.
- ప్రత్యేక సందర్భం కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తోన్న ఈ పోటీలలో విరివిగా పాల్గొని, ప్రత్యేకంగా రాసిన మీ మీ కవితలతో కవులూ, కార్టూన్లతో కార్టూనిస్టులూ, కామెడీ కథలతో కథకులూ, ప్రత్యేకంగా గడువు తేదీలోగా ఈ మెయిల్ కి పంపిస్తారనీ, మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నాం.

**email:bhuvanawards@gmail.com**

# పరిమళతో ప్రేమికుల రోజు

నల్లపాటి సురేంద్ర
9490792553



**హాయ్ స్వీట్ హార్ట్ గుడ్ మార్నింగ్ అంటూ తెల్లారి నాలుగింటికి సూర్యకి మెసేజ్ పంపింది పరిమళ.**

**మూడు గంటలు వరకు వర్క్ ఫ్రమ్ హోమ్ చేసిన సూర్య గాఢ నిద్రలో ఉన్నాడు. ఒక వంద వాట్స్ ఆప్ మెసేజ్‌లు యాభై మిస్డ్ కాల్స్ వచ్చాక బద్ధకంగా లేచి ఫోన్ చూసిన వెంటనే ఉలిక్కిపడ్డాడు.**

వామ్మో!

పరిమళ ఇన్నిసార్లు చేసింది ఏమిటి?...ఇప్పుడు కానీ సరిగ్గా జవాబు చెప్పకపోతే నాకు తిట్లు ఖాయం. ఎమర్జెన్సీ ఏమో... ఏదైనా ప్రాబ్లెమ్ ఏమో... అందుకే చేసి ఉంటుంది అని తిరిగి ఫోన్ చేశాడు.

"హల్లో పరిమళ ఏమైంది?" అంటూ సూర్య బాధ గా అడిగాడు.

"నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా?... లేదా?..." అంటూ గర్జించింది పరిమళ.

"అదేంటి పరిమళ అలా అంటావు? నీ కోసం పిచ్చోడిలా తిరిగిన రోజులు మర్చిపోయావా?"

"మరి అంత పిచ్చి ఉన్నప్పుడు ఈ రోజు విశేషం గుర్తు లేదా?"

'పుట్టినరోజు అప్పుడే కాదు కదా? దసరా నాడు అయింది! అప్పుడు నాకు పాతికవేలు బిల్లు అయింది. నా పుట్టినరోజు కూడా కాదు... మరి ఏమై ఉంటుంది. ప్రేమికులురోజుకింకా వారం టైం ఉంది...' అని మనసులో అనుకుని.

"పరిమళ ఈ రోజు ఏమిటో నువ్వే చెప్పు! నీ నోటి నుండి వినాలని ఉంది!" అని కవ్వింపుగా అన్నాడు.

"ఈ రోజు నుండి ప్రేమికుల వారం తెలుసా నీకు!" అంటూ పరిమళ గట్టిగా చెప్పడంతో అదేంటో అర్థం కాక తల పట్టుకున్నాడు.

"వారాలు తెలుసు...ప్రేమికుల వారం ఏమిటి పరిమళ?" అంటూ అడిగాడు తెలియక సూర్య.

"పిచ్చి మొద్దు!... ప్రేమికుల రోజు వచ్చే ముందు వారం ప్రేమికుల వారం అంటారు. అందులో ఈ రోజు 'రోజ్ డే' అంటే... ఈ రోజు నువ్వు నాకు రోజెస్ ఇవ్వాలి. చెప్పు ఎక్కడికి రమ్మంటావు?" అంటూ ప్రేమగా చెప్పింది పరిమళ.

"అది కాదు బంగారం! చాలా వర్క్ పెండింగ్‌లో ఉంది. రోజూ కలవాలంటే చాలా కష్టం! ప్రేమికులు రోజు నాడు కలుస్తాం కదా! మళ్లీ ఇవ్వన్నీ ఎందుకు చెప్పు?"(ఖర్చులు తప్పించు కోవడానికి ఈ మాట చెప్పాడు సూర్య)

"ఛీ! నా మీద నీకు ప్రేమ లేదు. అనవసరంగా నీకు ఎస్ చెప్పాను. అయినా అప్పట్లో నా పని మీదే ఉండే వాడివి కదా! ఎక్కడికి వెళ్తే అక్కడికి వచ్చేవాడివి కదా! నేను ఓకే చెప్పాక మాత్రం అసలు పట్టించు కోవడం మనేసావు!" అంటూ ఏడుపు అందుకుంది.

"సరే సరే ఇప్పుడు రాగం తీయకు! రేపు కలుద్దాం!" అంటూ ఫోన్ పెట్టేశాడు.

రోజ్ డే నాడు గులాబీ ధరలు చుక్కలు దాటాయి. మామూలు రోజులో ఒకటి పది రూపాయలు ఉంటే ఆ రోజు వంద అయింది. తప్పదు అనుకుంటూ కొన్నాడు సూర్య.

"ఎవరైనా ఒక గులాబీ ఇస్తారా!?... కనీసం వంద గులాబీలు అయిన తెస్తావు అనుకున్నా!" కోపంగా బుంగమూతి పెట్టుకుని అంది పరిమళ.


"గులాబీలో అంకెలు చూడకూడదు! ప్రేమను చూడాలి!"

"అలా అని గులాబీ బదులు జిలేబీ తెచ్చి ప్రేమను చూడమంటే బాగోదు కదా!" అని క్లాస్ పీకింది పరిమళ.

"సరే రేపు రెండో రోజు ప్రపోజ్ డే కాబట్టి నువ్వు రేపు సాయంత్రం 'ఖర్మ షాపింగ్ మాల్' కి వచ్చేయ్!" ఆర్డరేసింది పరిమళ.

ప్రపోజ్‌డేకి షాపింగ్‌మాల్‌లో పని ఏముం టుంది అనుకున్నా బయటికి చెప్పలేదు సూర్య.

రెండోరోజు ఖర్మ షాపింగ్‌మాల్‌కి వచ్చాడు. ప్రేమికులతో మాల్ నిండుగా ఉంది.





“సూర్య నువ్వు అయిదవ అంతస్తుకి వెళ్లి అక్కడ నుండి నాకు కనిపించేలా అరుస్తూ... ‘ఐ లవ్ యూ’ చెప్పాలి!” అంది పరిమళ.

‘నీకు పిచ్చి బాగా ముదిరిపోయింది! సిగ్గులేకుండా అందరి ముందు ఎలా చెబుతా’ అని అనుకున్నా ప్రేమ కోసం పరీక్ష తప్పలేదు.

మూడో రోజు చాక్లెట్ డే!

ఖర్చు తక్కువే అని సంబరపడినా సూర్యకి ఆ ఆశ నెరవేరలేదు.

అప్పటికే అయిదు వందల రూపాయల డైరీ మిల్క్ సిల్క్ చాక్లెట్ ఇచ్చినా... ‘ప్యూర్ డార్క్ చాక్లెట్ కావాలి... అది మూడు వేలే కదా!’ అని పేచీ పెట్టి కొనేలా చేసింది.

నాలుగో రోజు టెడ్డీ డే ! టెడ్డీ బేర్ ఇవ్వాలని ఆచారం ఎక్కడ నుండి వచ్చిందో డబ్బులు దండగ అంటూ చిరాకు పడిన సూర్య... పరిమళకి వెయ్యి రూపాయల టెడ్డీ ఇచ్చాడు.

పెదాలలో కూసింత నవ్వు కూడా లేక పోయేసరికి మండిపోయింది సూర్యకి.

అయిదో రోజు ప్రామిస్ డే!

5 స్టార్ హోటల్‌కి తీసుకెళ్ళింది పరిమళ. అయిదు వేలు బిల్లు అయ్యాకా...

“చూడు సూర్య! నాకు ప్రామిస్ చేయి! జీవితంలో ఏ అమ్మాయి వైపు చూడననీ!.. ఎవరు కూడా నా కన్నా అందంగా కనబడ కూడదనీ, ఎప్పుడు నా వెంటే తిరుగుతాననీ!

సూర్య ఆ నియమాలు విన్నాకా ఏమైనా చెప్పేలోపే ప్రామిస్ వేయించుకుంది.

ఆరో రోజు హగ్ డే!

ఈ రోజు కోసమే చాలా ఎదురు చూసాడు సూర్య. పరిమళ హగ్ ఇస్తే చాలు పెట్టిన ఖర్చు అంటూ మర్చిపోవచ్చు అని.

పరిమళ రాగానే ఎప్పుడెప్పుడు హగ్ చేసుకుందామా అని ఎదురు చూసాడు. అసలే ఖర్చు లేని రోజు కూడా ఈ రోజే! అని చాలా ఆనందంగా ఉన్నాడు.


“సూర్య హాగ్ డే కోసం నువు చాలా ఎదురు చూస్తున్నావు అని తెలుసు! నా దగ్గర ఒక ఆలోచన ఉంది నువు ఒప్పుకుంటావో లేదో కొంచెం టెన్షన్‌గా ఉంది.”

హాగ్ కోసమేమోనని సరే చెప్పు అన్నాడు.



**నేటి ప్రేమలు**

నాడు ప్రేమించు...
ప్రేమలో దించు...
ప్రేమను పంచు...
ఇప్పుడు ప్రేమించి ముంచు!




"ఏమి లేదు సూర్య! దగ్గర్లో అనాథాశ్రమం ఉంది కదా! వాళ్ళను కలిసి... పిల్లలందరికీ హాగ్‌లు... గిఫ్టులు ఇచ్చి ఎంజాయ్ చేద్దాం అనుకుంటున్నా!"

ఖర్చు లేదు అనుకున్నా... 'సెంటిమెంట్ ఫీల్' అని మనసులో అనుకుని-సరే అన్నాడు.

పది వేలు ఖర్చు అయ్యింది.

పిల్లలకు బొమ్మలు చాక్లెట్స్ ఇంకా రక రకాలు కొని పెట్టింది పరిమళ. అందరు థాంక్స్ అంటూ ఆనందంగా చెప్పారు.

పిల్లల ఆనందం చూసి ఉప్పొంగి పోయాడు సూర్య మంచి నిర్ణయం అని అనుకున్నాడు.

తరవాత రోజు కిస్ డే!

ఇది మిస్ అయ్యే ఛాన్స్ లేదని సంబర పడ్డాడు.

సాయంత్రం ఆరుగంటలకు పరిమళ పార్క్‌కు రమ్మని చెప్పిన సూర్య ముద్దు కోసం రెండు గంటలు ముందే వచ్చేశాడు.

కానీ పరిమళ పది దాటిన రాలేదు.

ఫోన్ చేస్తే ఎత్తలేదు.

'అసలే రేపు ప్రేమి కులు రోజు ఈ టైంలో ఇలా అయింది ఏమిటి? ముద్దు కూడా బ్యాలన్స్ ఉంది!' అనుకుంటూ ఆందోళన చెందాడు.

ప్రేమికులు రోజు వచ్చింది.

పార్క్‌లు సినిమా హాల్లూ, బీచ్‌లు ప్రేమి కులతో కిక్కిరిసిపోయింది.

పరిమళ కోసం ఆలోచించాడు.

'ఏమైపోయింది తను? అర్ధాంతరంగా కన బడక పోతే ఎం అనుకోవాలి?... ఏమైనా జరిగిందా?' అని విచారించాడు.

ఇంతలో కోలాహలంగా అరుపులు విన బడటంతో అటు చూసాడు సూర్య.

ఒక్కసారిగా షాక్!

పెళ్లి కూతురు బట్టలతో పరిమళ!

పక్కన పెళ్లి కొడుకు బట్టలతో మరొకడు.

స్నేహితులు గోలతో సందడిగా ఉంది.

కోపంతో రగిలిపోయాడు సూర్య.

"పరిమళ!" అంటూ గట్టిగా అరిచాడు.

"ఏయ్! సూర్య!" అంటూ దగ్గరకి వచ్చి-

"చాలా థాంక్స్! నీ వలనే భాస్కర్ ప్రేమ ఏమిటో తెలిసొచ్చింది!"

సూర్యకి అర్థం కాక పరిమళ వైపు భాస్కర్ వైపు చూసాడు.


"నీ దగ్గర నా ప్రేమ కోసం ఖర్చు పెట్టే డబ్బు ఉంది కానీ... భాస్కర్ దగ్గర నీ కంటే డబ్బు... నా కోసం చెయ్యి కూడా కోసుకునే ప్రేమ ఉంది! అందుకే ఆలోచించాను. సారీ సూర్య! ఏమి అనుకోవద్దు!" అని చాలా తేలికగా చెప్పేసింది.

"థాంక్స్ బ్రదర్!" అంటూ సూర్య చేయి కలిపాడు భాస్కర్.

"చేయి కోసుకుంటే ఇలా ఉండదే!" అని అనుమానంగా అడిగాడు.

"బ్రదర్ పరిమళకి చెప్పకండి! నేను బండి మీద నుండి పడ్డాను!... పరిమళ పిచ్చిది! తన కోసం అనుకుని... 'ఎస్' చెప్పేసింది."

'ఓరీ పిచ్చోడా!... నువు అదృష్టం అనుకుంటున్న ఈ పరిమళం... మరో 'ధన'వంతుడు కలిస్తే నీదీ నా పరిస్థితే! అప్పుడు దీని అసలు 'పరిమళం' నీ కర్థమవుతుంది.' అనుకుంటూ భాస్కర్ వైపు... సానుభూతిగా చూస్తూ మందుకు సాగిపోయాడు సూర్య.





హాస్యానందం సౌజన్యంతో

ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ హరగోపాల్ గారు వారి తండ్రి శ్రీ కమ్మదనం జగదీశ్వరాచారి గారి జ్ఞాపకార్థం ఈ కార్టూన్ పోటీ నిర్వహిస్తున్నారు.

# శ్రీ కమ్మదనం జగదీశ్వరాచారి స్మారక కార్టూన్ పోటీ

- మొదటి బహుమతి -రూ.5,000/-లు + ప్రశంసాపత్రం
- రెండవ బహుమతి -రూ.3,000/-లు + ప్రశంసాపత్రం
- మూడవ బహుమతి-రూ.2,000/-లు + ప్రశంసాపత్రం
- 10ప్రత్యేకబహుమతులు -రూ.500/-లు + ప్రశంసాపత్రం

కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ : 15-02-2022

✦ నవ్వించే కార్టూన్లకే ప్రాధాన్యం.
✦ సామాజిక స్పృహ ఉంటే మరీ మంచిది.
✦ ఒకరు 3 కార్టూన్లు పంపవచ్చును.
✦ బహుమతి పొందిన కార్టూన్లు మార్చి 2022 హాస్యానందంలో ప్రచురించబడుతుంది.

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను-hasyanandampoteelu@gmail.com

బహుమతి ప్రదానం మే,20, తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సభలో జరుగుతుంది.

**గమనిక**

మార్చి హాస్యానందం శ్రీ కమ్మదనం జగదీశ్వరాచారి గారి జ్ఞాపకార్థం నిర్వహించిన కార్టూన్ పోటీలో బహుమతులు పొందిన కార్టూన్లతో పాటు, ఈ పోటీ నిర్వహించిన ప్రముఖ సీనియర్ కార్టూనిస్టు శ్రీ హరగోపాల్‌గారి కార్టూన్లతో ప్రత్యేక సంచికగా రూపొందుతుంది.

## రచయితలకు కార్టూనిస్టులకు ముఖ్య గమనిక

✦ కథలు హాస్యభరితంగా ఉండాలి. అసభ్యకరమైన హాస్యం హాస్యానందంలో నిషిద్ధం! కొసమెరుపు హాస్య కథలకు ఆయువు పట్టు!
✦ మీ రచన ఇదివరకు ఎప్పుడూ, ఎక్కడా ప్రచురితం కాలేదన్న హామీ పత్రం జత పరచాలి.
✦ కథల పరిశీలనకు కనీసం రెండు నెలల వ్యవధి అవసరం.
✦ మీ రచనలు, కార్టూన్లు ఈమెయిల్‌కి పంపించండి- hasyanandam.mag @gmail.com
✦ **కార్టూన్లు** అశ్లీలంగా ఉండకూడదు. రాబోవు సంచికలో ప్రచురించడానికి, ముందు నెల **20వ తేదీ లోగా** పంపవలెను.
✦ **'మాటల్లేవు'** కార్టూన్లు ప్రతినెలా **15వ తేదీలోగా**, 'ఈ' మెయిల్‌కు పంపవలెను- quitefun.hasyanandam@gmail.com
✦ కార్టూన్లు, కథలు **పోటీలకు** పంపేవి 'ఈ' మెయిల్‌కు పంపవలెను- hasyanandampoteelu@gmail.com
✦ కార్టూన్లు **'దీర్ఘచతురస్రం'**లో మాత్రమే వేయవలెను.

**ఏమైనా సందేహాలుంటే 9 8 4 9 6 3 0 6 3 7 నెంబరుకు ఫోన్ చేయండి!**

# మౌనంగా మంచి నిర్ణయం



బొందల నాగేశ్వరరావు,
9500020101

**"కాంతం త్వరగా అట్లు పట్టుకురావే!... ఆలస్యమైతే టిఫిన్ వద్దని వెళ్ళిపోయేలా వున్నాడు మీ అన్నయ్య..." అంటూ అప్పారావుని చెయ్యి పట్టుకు లాగి సోఫాలో కూర్చోపెట్టాడు గంగరాజు.**

**"మీకు...అన్నయ్యకు ఎగ్ దోశెలు వేసి పట్టుకు వస్తున్నా నండీ... రెండు నిముషాలు ఓపిక పట్టండి!" అంది కిచ్చన్లో నుంచే భార్య కాంతం.**

"చెల్లెమ్మను ఇబ్బంది పెట్టకురా! అయినా ఎగ్ దోశంటే నీకు గొప్పేమో కాని నాకైతే మామూలే! ఇంకా చెప్పాలంటే మా ఇంట్లో నాన్‌వెజ్ లేని రోజంటూ వుండదు... నీకు తెలుసుగా!" అన్నాడు స్నేహితుడు అప్పారావు.

"ఆc!...ఆc...తప్పేళనిండా ముక్కలు లేని ఒఠ్ఠి కుర్మా చారేగా మీ ఇంట్లో వుండేది!" అని పకపక నవ్వాడు గంగరాజు.

చిన్నబుచ్చుకున్నట్టు చూశాడు అప్పారావు.

"వారంతేలే అన్నయ్యగారూ! మీరు తినండి. అన్నట్టు మీరు కూడా వదినమ్మను తీసుకొని మాతో పాటు ఇవాళ వస్తు ప్రదర్శనశాలకు రాకూడదూ?..." భర్త మాటలకు అప్పారావన్నయ్య నొచ్చుకుంటారేమోనని సర్ది చెబుతూ కిచ్చన్లోకి వెళ్ళింది కాంతం.

"ఎందుకులేమ్మా! వీడితో రావటం?... వీడు జోకులంటూ నాలుగు మాటలని పరువు తీయటం బాగుండదులే!" అంటూ ఎగ్ దోశె తిని చేయి కడుక్కొని- "వస్తానురా గంగరాజూ!" అంటూ కాఫీ కూడా తాక్కుండా వెళ్ళిపోయాడు అప్పారావు.

రెండు కాఫీలను ట్రేలో వుంచుకొని హాల్లోకొచ్చిన కాంతం...

"అన్నయ్యగారేరండీ?" కాఫీ కప్పును భర్తకు అందిస్తూ అడిగింది.

"వాడెప్పుడో తుర్రుమన్నాడు. పోనీలేవే!మళ్ళీ రేపు టిఫిన్ సమయానికి వస్తాడుగా! ఇంతకు నువ్వు రెడీ అయినట్టేనా?" కాంతం ముఖంలోకి చూస్తు అడిగాడు గంగరాజు.

"ఆc... ఎప్పుడో!" అంటూ కట్టుకున్న చీరవంక చూసుకుంది కాంతం.

"ఏమిటీ...ఆ వెలిసిపోయిన చీరతోనా! అబ్బే... అస్సలు బాలేదు!" ముఖం చిట్లించాడు.

"ఓయబ్బో!...అప్పటికి తమరేదో బోలెడు చీరల్ని కొనిపెట్టినట్టు!" అంటూ స్ట్రాంగు దెబ్బ కొట్టింది భార్య కాంతం.


"ఎందుకే అలా అంటావ్! మీ పుట్టింటినుంచి తెచ్చుకున్న ఆ పాతిక పట్టు చీరల్లో మంచిదొకటి కట్టుకోక పోయావా?" కూల్‌గా దెప్పికొట్టాడు భర్త గంగరాజు.

"కట్టు బట్టల్తో వచ్చాననేగా మీరంటుంది? ఇరవై అయిదేళ్ళనాటి మాట. ఇప్పుడెందుకులెండి... అయినా పొద్దాక మా కుటుంబాన్ని దెప్పేయకపోతే మీకు నిద్రపట్టదు!" సర్దుకుపోతూ అంది కాంతం.

"అలారా దారికి! వెళ్ళు... నేను తీసిచ్చిన ఎర్ర బోర్డరు గోధుమ రంగు పట్టు చీరను కట్టుకురా పో!" అన్నాడు.

అయిదు నిముషాల్లో రెడీ అయి వచ్చిన కాంతం-

"ఎలా వున్నానండీ?..." ముఖం నిండా సంతోషాన్ని పులుముకొని దీర్ఘం తీస్తూ అంది.




"నేను తీసిన చీరకదా! అది నీ అందాన్ని ఇనుమడింపజేసిందే కాంతం!" గంగరాజు మీసం దువ్వుకొంటూ అంటుండగా-

"నాన్నా! నేను రడీ!" అంటూ హీరోలా తయారై డిగ్రీతో చదువును సరిపెట్టుకున్న కొడుకు కిరణ్ వచ్చి నిలబడ్డాడు.

కొడుకును చూసి మురిసిపోతూ తల్లి కాంతమ్మ-

"నాన్నా! నువ్విప్పుడు పాత సినీ యాక్టరు శోభన్‌బాబులా వున్నావురా తండ్రీ! ఆ 'వోలా' కారును కాస్తా బుక్ చేయ్!... త్వరగా వెళ్ళిపోదాం!" అంది.

"అవున్రా... ఆ వోలా వాడి వద్ద ఇన్నోవా లేక క్వాలీసో వుంటే తీసుకురమ్మను...

ఎందుకంటే మీ అమ్మ వాళ్ళ ఇంట్లో కాలు క్రింద పెట్టకుండా కార్లలోనే తిరిగింది పాపం. అంటే... ఎద్దుల బండ్లే వీళ్ళ కార్లు మరి!!" నవ్వాడు గంగరాజు భార్య ముఖంలోకి చూస్తూ.

"ఇతరులను ఎగతాళి చేయటంలో మీరు మొదటి వరుసలో వుంటారండి... వారి మాటలకేం? నువ్వు పిలిపించు నాన్నా కారునూ!" కొడుకును బ్రతిమాలినట్టు హుకుం జారీ చేసింది తల్లి.

"ఇదిగో! నీ ఆర్డర్లను కాస్తా కట్టిపెట్టోయ్! పిల్లాడు వాడి టూవీలర్లో, మనం నా టూవీలర్లో వెళుతున్నాం...ఓకే!" అంటూ టూవీలర్ ఎక్కి కూర్చొన్నాడు గంగరాజు.

చేసేది లేక చిన్నబుచ్చుకున్న ముఖంతో భర్త వెనుక సీటులో కూర్చొంది కాంతం.

సాయంత్రం ఆరున్నర వరకూ ప్రదర్శనశాల మొత్తం మౌనంగా తిరిగి చూసి బయట పడ్డారు ముగ్గురూ.

అక్కడే డిన్నరు చేసి ఇంటికెళ్ళాలనుకున్న గంగరాజు కుటుంబం ఎదరే వున్న పెద్ద హోటల్లోకెళ్ళారు.

"కాంతం! ఏదైనా టఫిన్ తిందామా లేక భోజనం ఆర్డరిద్దామా?" అడిగాడు గంగరాజు.

"మనం రోజూ తింటున్నది భోజనమేగా! ఏదైనా వెరైటీగా పీజ్జా, బర్గర్ లాంటివి ఏవైనా ఆర్డర్ చేయండి" అంది శాంతమ్మ.

"అవునవును! నిత్యం నువ్వు మీ ఇంట్లో తినేవి అవేగా! కాకపోతే వాటినక్కడ రాగి రొట్టె, సొజ్జరొట్టెలంటారు... అంతే!" అని ఎగ తాళిగా నవ్వాడు గంగరాజు.

"మీరు మరీనూ! ఇలా ఎగతాళి చేయటం మానుకోరుగా?... నువ్వైనా చెప్పరా మీ నాన్నకు." కొడుకును కోరింది తల్లి.

"నేనూ నాన్నతో అనిపించుకోవటానికా? అది కుదరదే అమ్మా! పోయిన వారం నన్ను వాళ్ళాఫీసుకు తీసుకెళ్ళి వాళ్ళ బాసుతో నాకు వుద్యోగం ఇప్పించమని అడిగాడు నాన్న.


వాళ్ళ బాసు నాతో– "ప్యూను వుద్యోగం ఖాళీగా వుంది చేస్తావా?" అని అడిగాడు.

అందుకు నేను ఒప్పుకుందామా వద్దా అని ఆలోచిస్తుండగా నా వాలకాన్ని గమనించిన నాన్న–

"ఒరేయ్! ఇక్కడ జి.ఎం వుద్యోగం ఖాళీ వుంది చేస్తావటరా?" అని ఎగతాళి చేశాడే! నా మటుకు నేను సాధ్యమైనంత వరకూ నాన్నతో మాట్లాడకుండా వుంటేనే మంచిదనుకుంటున్నాను..." అని అంటుండగా వేడి వేడిగా మూడు ప్లేట్లు సాంబారు ఇడ్లీని ముందుంచాడు బేరర్.

మౌనంగా తింటున్నారు ముగ్గురూ.

అప్పుడు భార్య కాంతం ఆమె మనసులో 'కొడుకంటున్నదే కరెక్టు! వీరిని కదపకుండా, భార్య స్థానానికి భంగం వాటిల్లకుండా వీరి వెంట మౌనంగా నడవటమే నా శేష జీవితానికి మంచిది. ఈ సంగతి ఇన్నాళ్ళకు నా కొడుకు ద్వారా తెలిసొచ్చింది' అని అనుకొంటూ వెళ్ళి పిల్లాడి టూవీలర్లో కూర్చొంది కాంతమ్మ.



## నేటి ప్రేమలు



ఆమె బేంకు ఉద్యోగిని ప్రేమిస్తే ఏమయ్యింది?
ప్రతి మెసేజుకు ముందు ఓటీపీ పంపుతున్నాడు. ఎవరిగోల వారిది!

# కాశెమ్మ కొడుకు



ఆర్.సి.కృష్ణ స్వామి రాజు
9393662821

**కువైట్ నుంచి కాశెమ్మ కొడుకు కిష్టడు విమానంలోంచి దిగినాడు.**

**మద్రాసు మీనంబాకం నుంచి టాక్సీ మాట్లాడుకొని చంద్రగిరి మిట్టపాళెం చేరగానే, కిష్టడిని చూద్దామని చీమిడి ముక్కుల చెంగల్రాజు, అరగడ్డం అరుణాచలం, గుండీల గురుస్వామి, సద్దికూడు శివయ్య, మంగళం ముత్తుస్వామి, రచ్చబండ కాడ చేరినారు.**

ఊర్లోకి వచ్చిన కిష్టడి కారుని ఆపి తలా ఒక సంచీ ఎత్తుకున్నారు. పిచ్చాపాటి మాట్లాడుకుంటూ సందులో వున్న కాశెమ్మ ఇంటికి బయలుదేరినారు.

దోవలో గజ్జెల గుణవతి, మీసాల మునిలక్ష్మి, పక్కపాపిట పద్మావతి, దొర్రి పళ్ల దేవకి, బెల్ బాటమ్ బాలామణిలు కిష్టడిని పలకరించినారు.

మంచి నీళ్ల గుంట కాడినుంచి నీళ్ల బిందెతో వస్తా వున్న నాగవేణి జనాల్ని చూసి ఆగింది. టింగు రంగడిలా నడస్తావున్న కిష్టడిని చూసి–"కిష్టమావా! బాగుండావా?" అని అడిగింది.

వరుసకు మరదలైన నాగవేణి పలకరింపుతో కిష్టడి ఒళ్లు పులకరించి పోయింది. నోటి నిండా చక్కెర పోసినట్లయ్యింది.

సిగ్గుమొగ్గలై 'ఊ' కొట్టి ఊర్లోకి నడిచినాడు.

మొగిలి మేనమామ తెల్ల పంచె కట్టి, తలకి తెల్ల తువ్వాలు చుట్టి తన ఇంటి అరుగు పైన కూర్చొని వున్నాడు.

పక్కింటి పద్మ వేడి వేడి పకోడీ కాలుస్తోంది. నూనెలో పకోడీ కాలుతున్న ఘుమ ఘుమ వాసనలు పీలుస్తూ కూర్చొనివున్నాడు.

మామ దగ్గర కాసేపు నిలబడినాడు కిష్టడు. అవీ ఇవీ మాట్లాడినట్లే మాట్లాడతా, కువైట్ నుంచి తెచ్చిన రెండుసెంటు బాటిళ్లను మామ జేబులో విడిచి పెట్టినాడు. మేనల్లుడి మర్యాదకి మురిసి పోయినాడు మామ. కిష్టడు వందేళ్లుబతకాలని ఆశీర్వదించినాడు.

పంచాయితీ ఆఫీసుకాడ కిష్టడి క్లాస్‌మేట్లు ఎదురు వచ్చినారు. దుక్కోడు, గద్ద ముక్కోడు, ఎర్ర మొలతాడోడు, తట్ట ముఖమోడు, ఎద్దు చెవులోడు పలకరించినారు. అందరికీ కువైట్ చాక్లెట్లు పంచినాడు. చనువు కొద్దీ అందరూ కిష్టడి ఒళ్లంతా గిచ్చిగిచ్చి పెట్టినారు.

వీధి మలుపు తిరుగుతూ వుంటే లీలావతక్క కనిపించింది.

"బాగుండావా లీలావతక్కా!" అని అడిగినాడు కిష్టడు.

"ఏమి చెప్పేదిరా కిష్టా! కాటికి కాలు చాచిన ఎనభై తొంభై వయసోళ్లకి షుగరు రాలేదు, డెబ్భై అయిదుకే నాకు షుగర్ వచ్చిందట్రా కొడకా!" అంటూ కంటతడి పెట్టింది.

'పసివాళ్లకే షుగర్లూ, బీ.పీ.లు వస్తూంటే...' అని తనలో తాను అనుకొని నవ్వాలో, ఏడవాలో తెలియక కాసేపు ఆమెనే చూసినాడు. ఆమె చేతిలో కువైట్ రొట్టెలు కొన్ని పెట్టినాడు.

అమ్మపల్లి డ్యాం కాడికి బాతులు తీసుకెళ్తున్న బాలరాజు కువైట్ కిష్టడిని చూసి శిల లెక్కన నిలబడి పోయినాడు.


కాసేపటికి తేరుకొని బాతుల్ని రావిచెట్టు పక్కకి తోలినాడు.


బాలరాజు భార్య భార్గవి ఎడమ చేతిలో వెదురు బుట్ట వుంది. బుట్టలో గడ్డి పెట్టి, అందులో భద్రంగా బాతుగుడ్లు పేర్చబడి వున్నాయి.

భార్గవి "బాతుగుడ్లో... బలానికి గుడ్లో..." అని అరుస్తూ వుంది.

"మా బతుకులకి విమానాలెక్కి విదేశాలు వెళ్లలేము కానీ, విదేశాల నుంచి వచ్చిన మీ లాంటి వారిని మేము చూస్తే చాలు దొరా!... మాకు విమానం ఎక్కినంత సంబరం!" అని బాతుల బాలరాజు కువైట్ కిష్టడికి సలాం చేసినాడు.

నాలుగు బాతు గుడ్లని పాత పేపర్లల్లో చుట్టి కిష్టడికి బహుమతిగా ఇచ్చినాడు.





ఖుషీ అయిన కిష్టడు తన బ్యాగులోని రెండు అత్తరు బాటిళ్లు వెదికి వెదికి తీసిచ్చినాడు.

స్ప్రింగు మింగినోడి లెక్కన బాలరాజు గంతులేసినాడు. తన ఒంటికి కొంచెం... భార్గవి ఒంటికి కొంచెం అత్తరు పూసి వంగి వంగి సలాంలు చేస్తూ బాతుల్ని తోలుకెళ్లినాడు.

✦ ✦ ✦

ఇంటికొచ్చిన కిష్టడికి కాశెమ్మ ఉప్పు,పప్పు మిరపకాయ దిష్టి, టెంకాయ, నిమ్మకాయ దిష్టి, ఎఱ్ఱనీళ్ల కర్పూరం దిష్టి తీసింది.

కట్టెల పొయ్యి పైన ఇత్తడి బిందెలో కాచిన వేడి నీళ్లతో తలస్నానం చేయించింది. తలకి సాంబ్రాణి పొగవేసింది. ఒట్టి పిండి సంగటి ముద్దలు చిన్న చిన్నవి నాలుగు తట్టలో పెట్టి నాటుకోడి పులుసు దండిగా పోసింది. ఉప్పు కారం బాగా దట్టించిన లేత చింత చిగురు పచ్చడి తట్టలో పెట్టింది. కొసరి కొసరి తినిపించింది. తృప్తిగా తినినాడు కిష్టడు.

బిడ్డకి జీర్ణం సరిగా అవుతుందో లేదోనని అంగడి అన్నపూర్ణ చెప్పినట్లు పెప్సీ తాగించింది.

పట్టీల మంచంపైన కూర్చొంటూ ఖర్చులకి వాడుకోమని లక్ష రూపాయలు కాశెమ్మ చేతికిచ్చి, నడుము వాల్చినాడు.

ఇంతలో కిష్టడిని చూసేదానికి తూర్పు వీధి కుచేలక్క కొడుకు, కనకక్క కొడుకు, కాంచనక్క కొడుకు, కవితక్క కొడుకు అరటిపండ్లతో వచ్చినారు.

పడమటి వీధి మంజులక్క కూతురు, మణెమ్మ కూతురు, మల్లెక్క కూతురు, మునిలక్ష్మి కూతురు లేత బీరకాయలతో వచ్చినారు. ఉత్తరం వీధి సుబ్బక్క మొగుడు, సుబ్బలక్ష్మి మొగుడు, సుశీలక్క మొగుడు, ఉసిరి కాయలతో వచ్చినారు.

వచ్చినోళ్లందరికీ కాశెమ్మ వేడి వేడి అలసంద వడలు చేసి పెట్టింది. వద్దు వద్దంటూనే తిన్నారు. నల్లకుండ నీళ్లు తాగినారు.


“కువైట్లో ఎండాకాలం... వానాకాలం వుంటాయారా కిష్టా?’ అని కుచేలక్క కొడుకు అడిగినాడు.



**నేటి ప్రేమలు**

ప్రపంచంలో
ఇంటర్నెట్ ఆగిపోతే...
50% ప్రేమలు ఆగిపోతాయి!

నవ్వే ఆనందం



“అక్కడ అన్నందొరుకుతుందారా అబ్బీ?” అని మంజులక్క కూతురు అడిగింది.

అందరి ప్రశ్నలకీ నవ్వుతూ సమాధానాలిచ్చి, అందరికీ కువైట్ చాక్లెట్లు, ఖర్జూరాలు పంచి వారిని సాగనంపాడు.

✦ ✦ ✦

మధ్యాహ్నం మూడు గంటలకి ఊరి పెద్ద బండా రామన్న కాశెమ్మ ఇంటికి వచ్చినాడు.

కిష్టడిని కుశల ప్రశ్నలు అడిగినాడు.

“ఫారిన్‌కి పోయిన మన ఊరోళ్లంతా ఊరికి ఏదో ఒకటి చేస్తున్నారు... నీ గుర్తుగా నీవు కూడా ఏదైనా ఒకటి చేస్తే బాగుండు” అనినాడు.

ఏమి చేయాలన్నట్లుగా చూసినారు అమ్మా కొడుకులు.

“దుబాయ్ నుంచి వచ్చిన దూర్వాసులు నాయుడు ఊర్లో రెండు బోర్లు వేయించినాడు. బెహ్రాన్ బాలసుందరం బడికి గది కట్టించినాడు. ఓమన్ ఓబులేశు వీధి లైట్లు వేయించినాడు. ఖత్తర్ కార్తవరాయుడు నలుగురు ఆడపిల్లలకి సైకిళ్లు ఇచ్చినాడు. లిబియా లచ్చుంగాడు గుడికి మైకుసెట్ కొని ఇచ్చినాడు” అని వివరించినాడు.

“మన ఊర్లో చాలా ఇండ్లల్లో నల్లుల బాధ ఎక్కువయ్యింది... ఈ మధ్య నల్లి మిషన్ల అడ్వర్‌టైజ్‌మెంట్లు మొబైల్లో దండిగా వస్తున్నాయి. నువ్వు ‘ఊ’ అంటే, పదివేలు ఖర్చు పెడతానంటే మిషను నేను తెప్పిస్తా... ఆర్డరివ్వడం, క్యాష్‌పేమెంట్, డెలివరీ విషయాలు, ఊరికి నల్లిమిషన్ అంకితం... అన్నీ నేను ముందు వుండి చూసుకొంటా. నల్లుల బాధతీరి నిన్ను ఊరూరంతా తెగ పొగుడుతారురా కిష్టా!’ అనినాడు బండా రామన్న.

ఎప్పుడూ ఎవ్వరి దగ్గరా పొగిడించుకోని కిష్టడు పొగడ్తల ప్రస్తావన తెచ్చేసరికి పొంగిపోయినాడు.

కాశెమ్మ ఇచ్చిన మసాలా మజ్జిగ తృప్తిగా తాగి, బయలుదేరినాడు.


✦ ✦ ✦

ఆదివారం రాత్రి –

రాములవారి గుడికాడ ఊర్లోని మగ పిలకాయలు, ఆడ పిలకాయలు, మొగోళ్లు, ఆడోళ్లు, చిన్నా పెద్దా... అందరూ గుమిగూడినారు. ఊర్లో వాళ్లే కాకుండా చుట్టుపక్క ఊర్లోవాళ్లు కూడా వచ్చినారు.

ఇంటర్ చదివే మోహిని గుడి ముందర వయ్యారాలు పోతూ, మొబైల్‌లో ముగ్గులు చూస్తూ ముగ్గులేసింది.

ఒంటికి నైటీ, తలకి పోనీటైల్ వేసుకొని, ముగ్గులకు రంగులేసింది మంగళగౌరి... ఒంటిమిట్ట సొరకాయలు షామియానా వేయించినాడు. చింతకాయల సుబ్రమణ్యం మామిడి ఆకులతో తోరణాలు కట్టినాడు.



ఈ మధ్యనే పైట వేసిన పారిజాతం తలలో కాగడాలు పెట్టుకొని గుడికి గంప చామంతులు తెచ్చింది.

✦ ✦ ✦

మైకు ముందరికి వచ్చినాడు వైట్ అండ్ వైట్ డ్రస్సు వేసిన బండా రామన్న. సెంటు కొట్టుకొని జిగేల్ జిగేల్ డ్రస్సు వేసుకొచ్చి పక్కనే నిలబడినాడు కిష్టడు. టేబిల్ పైన పట్టు వస్త్రం పరచి కొరియర్ పార్శిల్ని అందరికీ కనబడేట్లుపెట్టినారు.

రంగంపల్లి రంగక్క గబగబా వచ్చి పార్శిల్‌కి పసుపు కుంకుమలు రాసింది. నడింపల్లి నీరజక్క బియ్యం, పసుపు కలిపి అక్షింతలు తయారు చేసి గిన్నెలో తెచ్చి పెట్టింది. రాసపల్లి రాజ్యమక్క రెండు మట్టి దీపాలు వెలిగించి, వాటి పక్కన నాలుగు మల్లెలు పెట్టింది. అద్దెపల్లి అనసూయ బృందం ప్రార్థనా గీతం పాడింది.

మైకు అందుకున్న బండా రామన్న నల్లి మిషన్ దాత అయిన కాశెమ్మ కొడుకు కిష్టడిని వీరుడు, ధీరుడు, శూరుడు, కర్ణుడు అంటూ పొగిడినాడు.

'తిరుమల కొండలో గుండులకు కరువా?... కువైట్ లో కాసులకు కరువా!' అని జనంలోంచి ఎవరో అరిచినారు.

అయినా జనం సరసరా చప్పట్లు కొట్టినారు.

"ఢిల్లీ నుంచి పదివేలు పెట్టి తెప్పించిన మిషను కాబట్టి దానిని అందరూ జాగ్రత్తగా వాడుకోవాలి. బండా రామన్న దానికి ఒక రికార్డు మెయిన్ టైన్ చేయాలి" అని హితవు చెప్పింది ఆడ లీడరు ఆదిలక్ష్మి.

"ఆలస్యమెందుకు?... నల్లి మిషన్ ఎలా వుంటుందో చూపండి!" అని అండమాన్ అన్నయ్య రెడ్డి ఎగిరెగిరి అరిచినాడు.

కిష్టడు తన అమ్మ కాశెమ్మ కాళ్లకి దండం పెట్టినాడు. కళ్లలోంచి ఆనంద భాష్పాలు రాలుతుంటే కత్తెరతో పార్శిల్‌రిబ్బన్ కత్తిరించినాడు. మళ్ళీ జనాలు ఈలలు, ఊలలు వేసినారు. చప్పట్లు కొట్టినారు. పలకలోళ్లు పలకలు కొట్టినారు. డప్పులోల్లు డప్పులు కొట్టినారు.

కిష్టడు భావోద్వేగానికి గురి అవుతున్నాడని భావించిన బండా రామన్న పార్శిల్‌ని తను విప్పడం ప్రారంభించినాడు.

పార్శిల్ విప్పుతూ వుంటే... కాగితాలు ఉండలు ఉండలుగా చిన్న కొండలు లెక్కన వస్తున్నాయి. మరికొన్ని కాగితాలు రిబ్బన్లు రిబ్బన్లుగా వస్తున్నాయి.

జనం ఆత్రంగా చూస్తున్నారు.

ఒకరినొకరు తోసుకుంటున్నారు. తొంగి తొంగి చూస్తున్నారు.


చివరిగా పార్శిల్లో చిన్న సైజు దబ్బా ఒకటి

## ఆన్‌లైన్ జిందగీ

వడ్డేపల్లి వెంకటేశ్






**నేటి ప్రేమలు**

వేలెంటైన్స్ డే ట్రూత్:
ప్రతీ జనరేషను, తమ తర్వాతి తరం వారు ప్రేమించడం అనే నేరం చేస్తున్నారు అనుకుంటుంది.

మిగిలింది.

అందరిలో అలజడి మొదలయ్యింది.

"మొబైల్ కన్నా చిన్నది నల్లి మిషన్... భలే...భలే... అబ్బో... అబ్బో!" అనుకున్నారు.

చిన్న డబ్బాని తెరిచినాడు బండా రామన్న.

డబ్బాలో మిలమిలా మెరుస్తున్న మీడియం సైజు గులకరాళ్లు రెండు వున్నాయి.

వాటితో పాటు చిన్న సైజు ప్రింటెడ్ పేపర్ వుంది.

జనాలలో రచ్చరచ్చ మొదలయ్యింది.

ఒకరి చెవులు మరొకరు కొరుక్కోసాగారు.

'సైలెన్స్ ప్లీజ్' అని అరచినాడు కాశెమ్మ కొడుకు.


ప్రింటెడ్ పేపర్‌లోని విషయం చదవ సాగాడు బండా రామన్న.

"మంచంలో కానీ... దుప్పటిలో కానీ... బొంతలో కానీ... ఇంటిలో ఇంకెక్కడయినా కానీ, నల్లి దొరికితే దానిని జాగ్రత్తగా పట్టు కొని 'X' అనే గులక రాయిపై వుంచాలి... ఆలస్యం చేయకుండా 'Y' అనే గులక రాయి తో దొరికిన నల్లిని గట్టిగా కొట్టి చంపాలి. అంతే... నల్లుల బాధ ఫినిష్. అంతేకాదు, ఈ మిషన్ సాయంతో పేను, ఈగ, దోమ లాంటి వాటిని కూడా మటాష్ చేయవచ్చు."

బండా రామన్న మాటలు పూర్తి కాక ముందే ఊర్లో కరెంటు పోయింది.

కరెంటు నిజంగా పోయిందో, ఫీజులు ఎవరైనా పెరికేశారో తెలియదు కానీ, గబు

రామకృష్ణ ఫౌండేషన్ సమర్పించు...




క్కున నల్ల దుప్పటి ఒకటి కిష్టడిపైన పడింది.

'జాగ్రత్త కిష్టా!' అని బండా రామన్న అరు స్తున్నాడు.

ఇంతలో ఎవరో కిష్టడిని కొట్టిన చోట కొట్ట కుండా కొట్టినారు.

అడుసు తొక్కినట్లు తొక్కినారు... చింత పచ్చడి లెక్కన ఎగిరెగిరి దంచినారు. గొడ్డును బాదినట్లు బాదినారు.

'క్యార్' అన్నాడు కిష్టడు.

'బతికుంటే బలిసాకు తిని బతకవచ్చు' అనుకొని వాటం చూసుకొని... సభా వేదిక నుంచి పరుగులు తీసినాడు.

పురుగూ పుట్రా చూసుకోలేదు... కయ్యి కాలువ చూడలేదు. గుండె గుప్పెట్లో పెట్టు కొని పరుగో...పరుగు.

ఎట్టకేలకు తిరుపతి రైల్వేస్టేషన్ చేరి నాడు. చలివేంద్రం నీళ్లు తాగినాడు. జేబులో వున్న పాస్ పోర్టుని తడిమి చూసుకున్నాడు.

గెసపోస్తూ, చెమటలు కారుస్తూ బొంబై రైలు ఎక్కినాడు. బొంబైలో ఫ్రెండ్స్‌ని పట్టు కొని కువైట్ వెళ్ళిపోదామనుకున్నాడు.


అమ్మ గుర్తొచ్చి కాశెమ్మకి ఫోన్ చేసి ధైర్యం చెప్పినాడు.

రైలు కంపార్టమెంట్లోని వాష్ బేసిన్ నీళ్లని ముఖంపై చల్లుకున్నాడు. ట్రైన్ స్టెప్స్ పైన కూర్చొని తిరుమల కొండల వైపు చూస్తూ వుంటే మొబైల్ మోగింది.

ఢిల్లీ నుంచి వయ్యారంగా అమ్మాయి– "మీరు కొన్న నల్లి మిషన్ బాగుందా?... బాగుంటే మీ మొబైల్లో 'A' క్లిక్ చేయండి. ఫ్రెండ్స్‌కి రెకమెండ్ చేయాలని వుంటే 'B' క్లిక్ చేయండి. మిషన్ పని తీరు మరింత తెలుసుకోవాలంటే 'C' క్లిక్ చేయండి. ఉచిత సర్వీసు కొరకు 'D' క్లిక్ చేయండి..."

మొబైల్‌తో తల బాదుకోసాగాడు కాశెమ్మ కొడుకు కువైట్ కిష్టడు.

శేషాచలం కొండ మీది నామాల స్వామి నవ్వుతూ వున్నాడు.



# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## రాంగ్ డెలివరీ

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**



తర్కారావ్ కాస్త గొంతు సవరించుకుని-

"ఓ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ బోయ్ కాలింగ్ బెల్ కొట్టగానే, లలిత మాస్క్ పెట్టుకుంటూ బయటికి వచ్చింది.

ఆమెని చూస్తూనే- "మేడం!... నేను మధ్యాహ్నం మీ ఇంటికొచ్చి, మీ వారు ఆర్డర్ చేసిన బిర్యానీ మీకు ఇచ్చి వెళ్ళాను. కానీ పొరబాట్న పన్నీర్ బిర్యానీకి బదులు... మామూలు బిర్యానీ ఇచ్చి వెళ్ళాను. కానీ మీరు పెద్ద మనసుతో తిరిగి నాకు ఫోన్ చేయలేదు... నామీద కంప్లైంట్ లాంటివి కూడా పెట్టలేదు. పైగా మీరు ఆర్డర్ తీసుకున్న బిర్యానీకి దీనికీ రెండువందల రూపాయిలు తేడా కూడా ఉంది. అప్పుడు ఇవ్వాల్సిన ఆర్డర్లు ఉండటంతో రాలేకపోయాను. ఖాళీ అయ్యేసరికి ఇలా సాయంత్రం అయిపోయింది. మీకు సారీ చెప్పి ఆ డబ్బు ఇచ్చేసి వెళ్దామని ఇలా వచ్చాను మేడం!" అని తల దించుకుని చెప్పాడతను.

ఆమె, ఓ క్షణం ఆగి- "ఇదిగో ఈ రెండు వందల రూపాయిలు కూడా ఉంచుకో!" అంటూ మరో రెండువందలు తీసి ఇచ్చింది.

"మేడం మళ్ళీ ఇదేంటి?" అడిగాడతను ఇంకా ఆశ్చర్యపోతూ.

"నిజం చెప్పినందుకు!" అందామె అతని వంక అభిమానంగా చూస్తూ.

దాంతో ఆ డెలివరీ బాయ్ చాలా చాలా సంతోషపడిపోయాడు.

రెట్టించిన ఉత్సాహంతో ఆ ఇంట్లోంచి బయటికి వస్తున్నాడు.

ఇంతలో బయటినుండి ఇంట్లోకి రాబోతున్న లలిత భర్త మధు, ఆ డెలివరీ బాయ్‌ని చూసి కళ్ళు తేలేస్తూ- "ను...ను... నువ్వు..." అంటూ బిక్కచచ్చిపోయాడు.

ఆ డెలివరీ బాయ్ మనసులో...

'ఇవాళ నాకు తెలియకుండానే ఎక్కడో, నక్కతోకతో పాటు నక్క మొత్తాన్ని తొక్కి, తొక్కి చంపేసినట్టున్నాను. ఇప్పుడు మళ్ళీ ఇతను కూడా విషయం తెలుసుకుని, నన్ను మెచ్చుకుని, డబ్బులు ఇచ్చే తీరతాడు' అని ఉబ్బితబ్బిబ్బైపోతూ, విషయం మొత్తం చెప్పాడు.

ఆ విషయం వింటూనే-"నో!"అంటూ పట్టరాని కోపంతో ఊగిపోతూ...

"చేసిందంతా చేసి ఇప్పుడు ఇలా దాన్ని గర్వంగా చెబుతావా బడవా రాస్కెల్!..." అంటూ ఆ డెలివెరీ బాయ్‌ని కింద పడేసి కందిపచ్చడి చేసినట్టు చితక్కొట్టేసాడు.

"ఇప్పుడు చెప్పు! అతను నిజం చెబితే మెచ్చుకోవాలే కానీ... ఆమె భర్త ఎందుకు అతన్ని చితకొట్టినట్టు?" అడిగాడు తర్కారావ్

"చాలా సింపుల్ సార్! అతని భార్య కోసం ఎంతో ఆశగా ఆర్డర్ చేసిన దానిని మర్చేసే సరికి కోపం పట్టలేక అలా పిచ్చి పట్టినట్టుగా అతన్ని పిచ్చికొట్టుడు కొట్టేసుంటాడు. అంతేనా సార్!" అన్నాడు నమ్మకంగా ముసిముసిగా నవ్వుతూ.

"కాదు తమరి బొంద! ఒక్క ఆర్డర్ మారినందుకే అతను అంత ఆవేశానికి లోనవుతాడా ఏంటి?... అసలు జరిగిందేవిటంటే... అతను ఆరోజు మధ్యాహ్నం డెలివరీ ఇచ్చింది వేరే అమ్మాయికి. అతని భార్య సాయంత్రమే ఊరునుండి వచ్చింది... ఆ డెలివరీ బాయ్ చెప్పినదానిని బట్టి... తన భార్య అసలు విషయం అర్థం చేసుకుందని గ్రహించాడు... తర్వాత ఆగ్రహించాడు. అతని గుట్టు భార్యకి తెలియడానికి కారణమయ్యాడనే కోపంతో, ఆ డెలివరీ బాయ్‌ని చితక్కొట్టేసాడు మధు... అదీ జరిగిన విషయం. నువ్వు కనీసం దగ్గరగా కూడా చెప్పలేకపోయావు... కనుక, ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు" అని తర్కారావ్ చెప్పడంతో...

"మీ తర్కం మీదే కానీ, నా తరపు అర్థం చేసుకోరు కదా!" అనుకుంటూ, అక్కడినుండి కదిలాడు సుబ్బారావు.






ప్రముఖ కార్టూనిస్ట్

# జి.ఎస్.ఆర్ ఫన్ ప్రశ్నలకు-
# సుదర్శనమ్ పంచ్ సమాధానాలు

*Cartoons: Samgram*



✦ అడవిలో ఉన్న జంతువులు మనుషుల మధ్యకి వస్తుంటే అడవిలోని మనుషులు, మనుషుల మధ్యకి రావడం లేదేంటి?

**వాళ్ళు 'మనుషులు' కాబట్టి!**




✦ బౌన్స్ అయ్యే చెక్కు ఇచ్చిన నిర్మాత గొప్పవాడా? పారితోషికం ఎగ్గొట్టిన నిర్మాత గొప్పవాడా?

**'బొక్కెట్టిన' వాడి 'గొప్పతనం' గురించి అడిగిన మీరు గొప్పవారు!**

✦ మీ దగ్గర మంచి సమాధానం ఉండి అందుకు తగ్గ ప్రశ్న దొరకలేదే అని బాధపడ్డరా ఎప్పుడైనా?

**ఎగ్జామ్‌కి ఒక్క ప్రశ్నకే సమాధానం చదువుకెళ్ళి... ఆ ప్రశ్న రాలేదే అని బాధపడకుండా... అన్ని ప్రశ్నలకు అదేసమాధానం రాసొచ్చిన బ్యాచ్‌లా ఉన్నారే!**





✦ జబర్దస్త్ వాళ్లే మేడలు, మిద్దెలు కడితే మీరు విల్లానే కట్టి ఉండాలి కదా?

**తెగింపు(?) లేని వాడు 'మిద్దెలు' కాదు కదా... 'అద్దెలు' కూడా కట్టలేడు!**




✦ మీకెప్పుడైనా కార్టూనిస్ట్‌గా కావాలని అనిపించిందా?

**కొందర్ని(?) చూశాక అనిపించటం మానేసింది!**



✦ వీధి వాకిలి ఎప్పుడు వాడతారు? దొడ్డి వాకిలి ఎప్పుడు వాడుతారు?

**ఇంతకీ ఆ 'వాకిలి' ఏ ఇంటిదో చెప్పలేదు...! సందర్భాన్ని బట్టి ఉంటుంది వాడకం!**



✦ ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేయని, సీసీ కెమెరాలు పెడతారా! లేదా పెట్టాక పని చేయవా?

**పని చేసినా...అందులో ఏమీ కనబడని కెమేరాలు పెడతారు!**

✦ ప్రశ్నలు అడగడమే కష్టం. సమాధానం చెప్పడం సులభం! కామెంట్!

**ఆ విషయాన్ని మీ ప్రశ్నతో ప్రూవ్ చేసారు... అడగటం అంత ఈజీ కాదని!**





✦ హాస్యనటుడి నుంచి విలన్ అనుకుంటున్నారా హీరోనా?

**'అసలైన' హాస్య(?) నటుడు!!**



✦ మీరు అన్ని రంగాల్లో నిష్ణాతులు కదా! కలలు ఏ రంగానికి చెందినవై ఉంటాయి ఎక్కువగా?


**'నిద్రా' రంగానికి!!!**





✦ చక్కనమ్మ చిక్కినా అందమే అంటారు. అంటే చక్కనయ్యలు చిక్కొద్దనేగా?

**మీకు సంబంధం లేని ఈ చక్కనయ్యల ప్రశ్న మీకెందుకు చెప్పండి?!**



✦ పోట్లాటతో మొదలైన ప్రేమ హిట్టా? తొలిచూపు స్పందనలో ప్రేమ హిట్టా? ఏది హిట్ ఫార్ములా?

**ప్రశ్నలే ఎయిటీస్‌లోవి అడిగారను కున్నా... ఫార్ములాలు కూడా అప్పటివే అడిగారే!!**



✦ ట్రాజెడీ కార్టూన్ అంటే ఏమిటి?

**మీరు వేసాక... మీక్కూడా నవ్వురానిది!**

✦ మీ రంగాన్ని కంటే ఎక్కువగా సంపాదించుకుంటూ రాజకీయ రంగం వాళ్లు సినీరంగం పైపడి ఏడుస్తారు ఎందుకు?

**వీళ్ళది 'సంపాదన' అని అనుకోకపోవటం వల్ల... 'దోపిడి' అనుకోవటం వల్ల!**



# వీరబాబు-వీడియో షూటింగ్



గంధ్రకోట సూర్యనారాయణ శర్మ
9666903960

**"ఇదన్యాయం గురూ! నీ ప్రాణస్నేహితుడ్ని, మోస్ట్ టాలెంటెడ్ వీడియోగ్రాఫర్ని నేనుండగా, నువ్వు నీ పెళ్ళికి ఇంకో స్టూడియోవాడిని మాట్లాడుకోవటమా? ఈ మాట నలుగురికీ తెలిస్తే నా 'స్మైల్ ప్లీజ్' ఫోటో స్టూడియోకి ఎంత అవమానం! ఎంత అప్రదిష్ట! 'నీ ఫ్రెండు తన పెళ్ళికి వేరే వీడియోగ్రాఫర్ని పెట్టుకున్నాడటగా?' అని కనిపించిన ప్రతి అడ్డమైనవాడూ అడుగుతుంటే రేపట్నుంచి నేను నలుగురిలో తలెత్తుకుని ఎలా తిరిగేది చెప్పు గురూ?" అంటూ వీరబాబు గోవిందాన్ని చొక్కా పట్టుకుని నిలదీశాడు.**

"చొక్కా వొదలకపోయావంటే చినిగిపోద్ది...జాగ్రత్త" అంటూ గోవిందం తన చొక్కా పట్టుకున్న అతడిచేతుల్ని అవతలికి నెట్టి పారేశాడు.

"అంతేలేరా బావా? బతిమాలుతున్నాను కదా అని నన్నే అంత మాట అంటావా?" అంటూ మళ్ళీ చొక్కా కాలర్ని పట్టుకుని వేలాడాడు వీరబాబు.


"ఓర్నాయనా!...నేనన్నది నా చొక్కా చిరుగుద్ది అని. నిన్ను కాదురా బాబూ! వొదులు. అయినా నీకేం అనుభవం ఉందిరా పెళ్ళి వీడియో తియ్యటానికి?" అన్నాడు గోవిందం చొక్కా విడిపించుకుంటూ.

"ఉద్యోగానికెళ్తే అడిగినట్టు ప్రతివాడూ అనుభవం ఉన్నవాడే కావాలంటే ఎట్టా చచ్చేది? ఎవ్వడూ మొదటిసారి అవకాశం ఇవ్వందే అనుభవం ఎట్టాగొస్తుంది బాసూ?" వాపోయాడు వీరబాబు.


"ఏడ్సావులే! నిన్నగాక మొన్న స్టూడియో పెట్టావు. ఇంతవరకూ ఏ ఒక్క పెళ్ళిలోనైనా ఫోటోలు తీశావా? అదీగాక నువ్వసలే కంగారు గాడివి. హడావుడి ఎక్కువ. కుదరక కుదరక నాకు ఇన్నాళ్ళకి పెళ్ళి కుదిరింది. కాస్త మంచి ఫోటోగ్రాఫర్ని చూసుకుంటే పదికాలాల పాటు నా పెళ్ళి ఫోటోలు చూసుకోవచ్చు" అన్నాడు గోవిందం.

"అదేంటి బాసూ అలాగంటావ్! ఈమధ్య ఫోటోగ్రఫీలో నేనెంత ఆరితేరానో నీకు తెలీదు. మొన్న మా ఊరెళ్ళినప్పుడు మా పంచాయితీ సర్పంచి ఇంట్లో ఫంక్షన్‌కి ఆ ఫ్యామిలీ లేడీసు ఫోటోగ్రాఫర్‌గా నన్ను పిలిచారు. నేను తీసిన ఆ ఫోటోలు, వీడియోలు చూసి ఇక జూడూ... ఆ లేడీసంతా ఎలా వెంటబడ్డారంటే..." అంటూండగా మధ్యలో అందుకుని... "ఎందుకు.. తన్నటానికా?" అన్నాడు.

"పో గురూ! నీవన్నీ జోకులు. నేను తీసిన ఆ ఫోటోలూ, వీడియోలూ చూసి, ఆ ఇంట్లో వాళ్ళంతా పిచ్చ హ్యాపీ. సర్పంచి సంగతయితే చెప్పనవసరం లేదు... 'మనూళ్ళో ఏ ప్రోగ్రాం జరిగినా నిన్ను పిలుస్తానోయ్ వీరబాబూ!" అని పంచాయితీ పెద్దలందరి ముందూ చెప్పాశాడు... ఇది జూసి ఊళ్ళో ఫ్యామిలీ లేడీసంతా తమకు కూడా ఫోటోలు తియ్యాల్సిందేనని ఒకటే బతిమిలాడటం... కుదరదమ్మా అంటే వదిలితేనా? 'నువ్వు తియ్యకపోతే ఇక ఈ జన్మలో మేమెవ్వరమూ ఫోటోలు దిగనే దిగం!' అంటూ భీష్మించుక్కూర్చున్నారు. కానీ నేను 'ఠాట్! నాకెక్కడ కుదురుతుంది. మా ఫ్రెండు పెళ్ళి ఉంది' అని చెప్పి అక్కడంతమంది వెంటబడ్డా తప్పించుకుని వచ్చేశాను... నిజం గురూ ఒట్టు! పెళ్ళి వీడియోలంటూ తీస్తే అది నీ పెళ్ళితోనే మొదలుపెట్టాలి అని ఒట్టేసుకుని నేనుంటే... 'అనుభవమూ ఆవకాయా'... అంటూ నువ్వు నన్నే అనుమానిస్తున్నావా? నీ పెళ్ళి కోసమే గదా, ఈ మధ్య ఎన్ని పెళ్ళిళ్ళ ఆఫర్లు వొచ్చినా వదిలేసుకున్నాను... నీకోసం ఇంత త్యాగం చేసిన ప్రాణమిత్రుడికి నువ్విలా మిత్రద్రోహం చేస్తావా మావాఁ?!!" అన్నాడు ముక్కు ఎగబీలుస్తూ.




"ఏడ్సావులేగానీ! ఒరే...తెలీకడుగుతాను... ఆ పిలుపులేంట్రా?... ఒక్కోసారి ఒకో వరస మార్చి పిలుస్తావు. ఒకసారి గురూ అంటావు! ఇంకోసారి బావా అంటావ్...మరోసారి మావాఁ అంటావు... మళ్ళీ బాసూ అంటావ్! నీలానే నీ పిలుపులో కూడా బ్యాలెన్స్ లేదు."



"ఓకే!... అలాగే! ఇకనుంచి 'గురూ' అనో 'బాసూ' అనో ఏదో ఒక పిలుపుకే ఫిక్సయి పోతాలే మావాఁ! ఒట్టు! అమ్మతోడు. నా మాట నమ్ము బావా!..." అనేసరికి గోవిందం తలపట్టుకున్నాడు.

"ఒకే గురూ! నువ్వు నన్నసలు నమ్మట్లేదు కదా! ఒకవేళ ఇప్పుడు నీ పెళ్ళి ఫోటోలు నేను సరిగ్గా తియ్యలేదనుకో... ఇక రెండో సారి నన్ను పిలవకు!" అంటూ గడ్డం పట్టుకున్నాడు.

గోవిందం ఉలిక్కిపడి– "అంటే ఏంట్రా నీ ఉద్దేశ్యం? నీ ఫోటోల కోసం నేను రెండో పెళ్ళి చేసుకో వాలా?" అన్నాడు కోపంగా.

"అది కాదు గురూ! బలేవాడివే. పెళ్ళయ్యాక ఇక వేరే ఫంక్షన్లే ఉండవా ఏంటి? మా సిస్టర్ సీమంతం, బుడ్డోడి నామకరణం, అన్నప్రాశన... అన్నీ తీసేది మనమే. అప్పుడు నువ్వే నా వెంటబడి 'ఒరే వీరబాబు! మా ఫోటోలు నువ్వే తియ్యరా ప్లీజ్' అంటూ నా కాళ్ళా వేళ్లాపడతావు చూడు" అంటూ జిడ్డులా పట్టుకుని ఎంతకీ వదలకపోవటంతో, ఇహ లాభం లేదనుకుని "సరేరా! నీకు ఒక ఛాన్సిస్తా! అదీ ఫోటోల వరకే. వీడియో మాత్రం వేరే స్టూడియోవాడు చూసుకుంటాడు" అన్నాడు.

"ఇదింకా అన్యాయం గురూ! రెండూ నాకే ఇవ్వొచ్చుగా!"

"లాభం లేదు. ఫోటోల వరకే నీకు ఛాన్స్. కాదూ కూడదంటే చెప్పు. అది కూడా వాడికే ఇచ్చేస్తా" అని కరాఖండీగా చెప్పాడు.

దాంతో వీరబాబు "గురూ! ఇప్పుడే చెప్తున్నాను. నీ పెళ్ళి మండపంలోకి ఇంకో వీడియో గ్రాఫర్ కాలు పెట్టాడంటే నేనక్కడే నిరాహారదీక్షకి దిగుతా. ఇహ నీ ఇష్టం" అంటూ తిష్టవేసు క్కూర్చున్నాడు.


దాంతో ఇక అతడికి తన పెళ్ళి ఫోటోగ్రఫీ కంట్రాక్ట్ వీరబాబుకి ఇవ్వక తప్పలేదు గోవిందానికి. "సర్లే! స్నేహితుడివనీ, ఏడుస్తున్నావనీ ఒప్పుకుంటున్నాను. ఏదైనా తేడా జరిగిందో..." అంటున్న... గోవిందం రెండు చేతులూ పట్టుకుని, "ఏం జరగదు. నువ్వా మాట మీదే ఉండు! వస్తా. నీ పెళ్ళిలో కలుస్తా గురూ!" అంటూ వెళ్ళిపోయాడు వీరబాబు.

✦ ✦ ✦

**నేటి ప్రేమలు**



మేకప్ లో ఉన్న నిన్ను చూసి
పొరబడి లవ్ లెటర్ ఇచ్చాను.
దయచేసి తిరిగిచ్చెయ్యి!




పెళ్ళికూతురు చిత్రాంగికి ఫోటోలంటే తగని పిచ్చి. తమ కాలనీలో ఎవరింట్లో ఏ ఫంక్షన్ జరుగుతున్నా అక్కడకు ఫుల్లుగా మేకప్ వేసుకుని తయారయ్యేది. ఒకవేళ వాళ్ళు పిలవకపోతే, వాళ్ళకి గుర్తుచేసి మరీ పిలిపించుకుని వెళ్ళేది. ఆ ఫోటోల్లో ఆ ఇంటి వాళ్ళలో ఎవరైనా మిస్సవ్వొచ్చేమోగానీ, చిత్రాంగి మాత్రం ప్రతి ఫోటోలోనూ ఉండేది. ఇక తన స్నేహితురాళ్ళ పుట్టినరోజులకీ, పెళ్ళిళ్ళకీ అయితే ఫుల్ చిత్రాంగిదే హవా. అలాంటమెకు, తమ పెళ్ళికి ఫోటోగ్రాఫర్‌గా స్మైల్‌ప్లీజ్ స్టూడియో ఓనర్ని గోవిందం మాట్లాడాడని తెలిసింది. విచారిస్తే అతని పేరు వీరబాబు అనీ, అతగాడు తన కాబోయే మొగుడికి మంచి ఫ్రెండని కూడా తెలిసింది. ఇంకేముంది... క్షణం కూడా ఆలస్యం చెయ్యలేదు. వెంటనే వీరబాబుకి కబురుపెట్టింది. ఇలా పెళ్ళికూతురు రమ్మం దని కబురందటం ఆలస్యం, అఘమేఘాల మీద వచ్చేసి, 'జీ హుజూర్' అంటూ ఆమె ముందు వాలిపోయాడు వీరబాబు.

"మా పెళ్ళి ఫోటోలు తీసేది నువ్వేనటగా అన్నయ్యా!... ఫోటోగ్రాఫర్‌గా నీలాంటి అన్నయ్య ఉండటం నా పూర్వజన్మ సుకృతం" అంది.

వీరబాబు ఛాతీ రెండింతలు ఉబ్బి పోయింది.

"అవును చెల్లాయ్ మనమే! ది ఫేమస్ ఫోటోగ్రాఫర్ వీరబాబు!" అన్నాడు.

"అయితే ఈ చెల్లాయి చిన్న కోరిక ఒకటి తీర్చలేవా అన్నయ్యా?" అడిగింది దీనంగా.

"ఎంతమాటన్నావమ్మా?... చెల్లాయ్ అడు గటమూ ఈ అన్నయ్య తీర్చకపోవట మూనా? అడుగమ్మా!"

"ఏం లేదన్నయ్యా. మా పెళ్ళిలో నువ్వు తీసే ప్రతి ఫోటోలోనూ ఈ చెల్లెలు తప్పని సరిగా ఉండాలి. నీ చెల్లెలి ఈ ఒక్క కోరిక తీర్చవూ?" అని గోముగా అడిగింది.


పెళ్ళికూతురే బ్రతిమాలేసరికి వీరబాబు తెగ సంబరపడిపోయి– "ఓకే చెల్లాయ్! ష్యూర్. నీ కోరిక ఈ అన్నయ్యకు చెప్పా వుగా. ఇక నువ్వు మర్చిపో. మా గోవిందం గాడు లేకున్నా సరే నువ్వు మాత్రం అన్ని ఫోటోల్లోనూ ఉండేట్లు నేన్జూసుకుంటా నంతే!" అని హామీ ఇచ్చేశాడు.

✦ ✦ ✦

పెళ్ళి తంతు మొదలైంది. స్నాతకం చేసు కుంటుండగా ఆ చుట్టుపక్కల వీరబాబు కోసం చూసిన గోవిందానికి అతడు కనబడ లేదు. పక్కనున్నవాడ్ని అడిగితే పెళ్ళికూతురి గౌరీపూజ ఘట్టం ఫోటోలు తీస్తున్నాడని తెలిసింది.

పదిసార్లు కబురు చేస్తే ఎట్టకేలకు స్నాతకం అయిపోయే సమయానికి తాపీగా వచ్చాడక్కడికి. అతడ్ని చూస్తూనే కస్సు మంటూ ఎగిరాడు గోవిందం–

"ఏరా... ఇక్కడ కార్యక్రమానికి లేకుండా ఎక్కడ తగలడ్డావు? నీకీ పెళ్ళి కంట్రాక్ట్ ఇచ్చింది నేను. నా కాబోయే మామ కాదు. ఇహ ఈ క్షణం నుంచి నువ్వు నా కళ్ళ ముందే ఉండాలి. లేకుంటే చంపేస్తా! అర్థ మైందా?" అనేసరికి...



"సారీ గురూ! పెళ్ళికూతురు బ్రతిమాలి తేనూ, నీక్కాబోయే భార్యేగదా అని అక్కడి కెళ్ళా. ఇహనుంచి నీ దగ్గరే ఉంటాగా" అని తలాడించేశాడు.

కొద్దిసేపటి తర్వాత కాశీయాత్ర ఘట్టం మొదలైంది. గొడుగేసుకుని బయల్దేరుతున్న వీరబాబు,ఫోటోలు తియ్యకుండా రెండు చేతులూ కట్టుకుని ఓ పక్కగా నిలబడ్డ వీర బాబుని చూసి, 'ఫోటోలు తియ్యవేరా?' అన్నట్లుగా సైగ చేశాడు.

ఆ సైగలు చూస్తూనే, పెళ్ళికూతురున్న గదివైపు పరిగెత్తాడు వీరబాబు.

"ఒరే ఒరే! అటెక్కడికిరా?..." అని గోవిందం పిలుస్తున్నా వినిపించుకోలేదు. మరునిమిషంలో పెళ్ళికూతుర్ని వెంటబెట్టు కుని అక్కడికొచ్చాడు.

వస్తూ వస్తూనే పురోహితుడితో–

"ఏమండీ పంతులుగారూ! ఇదెక్కడి విడ్డూరం? పెళ్ళికొడుకు కాశీకెళ్తున్నాడుగదా! పక్కన పెళ్ళికూతురుండక్కర్లేదా? ఒక్కడ్నే పంపించేస్తారా ఏంటి కాశీకి?" అన్నాడు.

పంతులుగారు ఆశ్చర్యపోయి– "కాశీ యాత్రలో పెళ్ళికూతురేవిఁటి వెధవ ఆవ పిండి మొహం నువ్వూనూ. ఆవిడ తమ్ముడో, అన్నయ్యో ఉండాలిక్కడ... వాడిని పిలిపిం చండి!" అన్నారు.

ఆ మాటలకు అక్కడున్నచిత్రాంగి ముక్కు పుటాలెగరేస్తూ గోవిందాన్ని చూసి...




"అంటే నేను లేకుండానే పెళ్ళి కూడా చేసేసుకుంటారా?" అడిగింది.

అలా ఆమె సీన్లోకి రావటం ఆలస్యం, వీరబాబు కెమేరా ఆన్ చేసి, టకటకా నాలుగు ఫోటోలు లాగించేశాడు.

ఆమె తల్లిదండ్రులు అక్కడికి పరిగెత్తు కొచ్చి, కోపంగా వీరబాబుని చూసి– "వీడు చెప్పటమూ... ఇది పరిగెత్తుకురావటమూ బాగానే ఉంది. ఇదేం పద్ధతే? పద!" అంటూ తమ కూతుర్ని అక్కడ్నుంచి లాక్కుపోయారు.

తనకేసి కోపంగా చూస్తున్న గోవిందం కళ్ళకి కనబడకుండా వీరబాబు అక్కడ గుమి గూడివున్న జనాల మధ్యకి దూరిపోయాడు.


✦ ✦ ✦

పెళ్ళి కార్యక్రమం మొదలైంది. వధూ వరులు ఎదురెదురుగా పీటలమీద కూర్చు న్నారు.

వీరబాబు తన కెమేరాతో పెళ్ళికొడుకు వెనక సెటిలయ్యాడు.

వేదిక ముందు కుర్చీల్లో కూర్చుని పెళ్ళిని తిలకిస్తున్న బంధుజనంవైపు వీపు పెట్టి, వధూవరులవైపు తన కెమేరా ఫోకస్ చేశాడు వీరబాబు. కెమేరాకి అడ్డం వచ్చినవాళ్ళని పదే పదే పక్కకి నెట్టేస్తూ, ముందుకీ వెనక్కీ వంగి వంగి మరీ ఫోటోలు తీయసాగాడు.

బట్టలు మార్చుకుని రమ్మని పురోహితుడు చెప్పటంతో, లేచిన పెళ్ళికూతురి వెనకే కెమెరా పట్టుకుని బయల్దేరాడు వీరబాబు. గది గుమ్మం దగ్గరకెళ్ళేసరికి, అక్కడ నడు మ్మీద రెండు చేతులూ పెట్టుకున్న గోవిందం బొమ్మ అడ్డుతగిలి, గుడ్లురిమేసరికి, అతని గుండె గుభేలుమంది.





## నేటి ప్రేమలు

**ఎస్సెమ్మెస్ లవ్ ప్రపోజల్: నన్ను ప్రేమిస్తే 1 అని, లేకపోతే 2 అని, ఆలోచిస్తాను అంటే 3 అని, పోరా ఎదవా అనుకుంటే 4 అని నాకు మెసేజు పంపు**

దాంతో కెమేరాని ఆఫ్ చేసి, జనాలవైపు తిప్పి రకరకాల ఏంగిల్సులో ఫోటోలు తీస్తున్న ట్లుగా కలరింగ్ ఇవ్వటం మొదలుపెట్టాడు.

పెళ్ళికూతురి తండ్రి, పెళ్ళికొడుకు కాళ్ళు కడిగే సీన్ మొదలయ్యేసరికి, అతడు అక్కడ నిలబడ్డ అందర్నీ పక్కకి నెట్టేసి, వాళ్ళమధ్య లోకి దూరి, బోర్లా పడుకుని, కాళ్ళు కడుగు తున్న దృశ్యాన్ని క్లోజప్‌లో తియ్యటం మొదలు పెట్టాడు.

వధూవరులు జీలకర బెల్లం ఒకరి తల మీద ఒకరు పెట్టుకొంటుండగా వీరబాబు ఆ మధ్యలోకి వెళ్ళి– "ఇటు చూడాలి! ఇటు చూడాలి!" అంటూ పెళ్ళికూతుర్ని కెమేరా వైపే చూడమంటూ అరిచాడు.




పురోహితుడు–"జీలకర్ర బెల్లం పెట్టేట ప్పుడు పెళ్ళికొడుకుని కాకుండా పెళ్ళి కూతురు నీ కెమేరాని చూడాలా?... ఆ అమ్మాయికి పెళ్ళయ్యేది పెళ్ళికొడుకుతోనా? నీ కెమేరాతోనా?" అంటూ హుంకరించటం తో వీరబాబు కాస్త వెనక్కి తగ్గాడు.

ఇహ చిట్టచివరి ఘట్టం... తాళి కట్టటం కోసం గోవిందం లేవగానే, వీరబాబు వెళ్ళి, అతడి కాళ్ళ దగ్గర వెల్లికిలా పడుకుని, తాళి కట్టే సీన్ చిత్రిస్తూ– "స్మైల్ ప్లీజ్" అన్నాడు.

దాంతో గోవిందానికి వొళ్ళు మండి–

"ఒరేయ్! నిన్నుండమన్నది నా కళ్ళ ముందు. కాళ్ళదగ్గర కాదు. నువ్విట్లాగే అన్ని టికీ అడ్డమొచ్చావో నీ పీక తొక్కేయగల్ను" అంటూ కాలు లేపటంతో... 'ఎందుకైనా మంచిది, వీడు తొక్కినా తొక్కుతాడు' అను కుని చటుక్కున లేచి నిలబడ్డాడు.

పెళ్ళి తంతు జరిగినంతసేపూ ఆ వేదిక మీద వీరబాబు వీరంగం కళ్ళారా విసిగి పోయిన అతిథులంతా– "ఏవిటయ్యా!... అసలు మేము పెళ్ళి చూడటానికి వచ్చినట్లు లేదు. నీ 'దివ్యమంగళ పృష్ఠ భాగం' చూట్టా నికి వచ్చినట్లుంది" అంటూ ఒకళ్ల తర్వాత ఒకళ్ళు కసిగా అతన్ని స్టేజీ అంచుదాక నెట్టే యటంతో, ఒక్కసారిగా స్టేజీమీంచి వెల్లికిలా కిందికి పడ్డాడు. మళ్ళీ లేచి కెమేరా అందు కుని స్టేజీపైకి ఎక్కి, ఎలాగోలా తాళి కట్టే సమయంలో సిగ్గుపడుతున్న పెళ్ళికూతురి ముఖాన్ని తన కెమేరాలో బంధించాడు.

ఆ విధంగా మొత్తంమీద పెళ్ళికూతురికి ఇచ్చినమాట ప్రకారం, ఏ ఫోటోలో చూసినా, ఏ యాంగిల్లో చూసినా పెళ్ళికూతురు కనిపిం చేట్లుగా ఫోటోలు తీశాడు.

✦ ✦ ✦


రెండ్రోజుల్లో ఎడిటింగ్ కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకుని, పెళ్ళి వీడియోని ఒక పెన్ డ్రైవ్‌లో వేసుకునిగోవిందం ఇంటికి తీసు కొచ్చేశాడు వీరబాబు.

"చూశావా గురూ! వేరే వాళ్ళైతే, నీకు పిల్లలు పుట్టి, వాళ్ళు పెరిగి పెద్దయ్యేదాకా, నీ పెళ్ళి వీడియో నీకు ఇచ్చేవాళ్ళు కాదు. నేను కాబట్టి అప్పుడే రెడీ చేశా!" అన్నాడు.

అప్పుడా ఇంట్లో నవదంపతుల శోభనం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పుడు కుదర దన్నా ముందు వీడియో చూడాల్సిందేనంటూ తను తెచ్చిన పెన్ డ్రైవ్‌ను టీవీకి కనెక్ట్ చేసి, చూడటానికి రమ్మని ఇంట్లోవాళ్ళందర్నీ పిలి చాడు. గోవిందంతో సహా అందరూ వచ్చి టీవీ ముందు కూర్చున్నారు.

వీడియో రన్ అవటం మొదలైంది.

మొదట టైటిల్స్. ఆ తర్వాత పెళ్ళి మంద పంలోకి అందరూ వచ్చే సీన్. అక్కడ్నుంచి కెమేరా పెళ్ళికూతురున్న గదిలోకి వెళ్ళి పోయింది. అక్కడ ఆమె గౌరీపూజ చేస్తున్న దృశ్యం, ఆమె బంధుమిత్రులందరూ హడా వుడి, ఆర్భాటం... ఇవి తప్ప ఎంతసేపు



చూసినా వీడియోలో తను మాత్రం కనబడక పోవటంతో చిర్రెత్తుకొచ్చిన గోవిందం–

"ఇందులో నేనెక్కడరా?" అనడిగాడు.

"ఉండు గురూ! సినిమా మొదలవ్వగానే హీరో ఎంట్రీ ఉంటుందేంటి? కాస్త ఓపిక పట్టు!" అన్నాడు.

తర్వాత కొద్దిసేపటికి బంధువులందరితో కలిసి పెళ్ళికొడుకు వస్తున్న సీన్. అది చూసి చప్పట్లు కొడుతూ– "చూడు చూడు...నీ ఎంట్రీ ఎంత గ్రాండ్‌గా ఉందో చూశావా?" అనరిచాడు వీరబాబు. ఆ వస్తున్న గుంపులో ఎక్కడో ఒక మూల ఇరుక్కుపోయినట్లుగా నయాపైసా సైజులో గోవిందం మొహం కనిపించింది. అది చూసి వీరబాబుని గుర్రుగా చూశాడు గోవిందం.

ఇక అక్కడ్నుంచి సీన్ పెళ్ళి పీటలమీదికి మారింది. ఎంతసేపు చూసినా గోవిందం వీపు కనిపించటంతో "ఇదేంట్రా?... నా మొహం కనిపించదా?..." అనడిగాడు గోవిందం కోపంగా.

దానికి వీరబాబు "నా కెమేరా నీ వెనకవైపు ఉంటే నీ మొహం ఎట్లా కనిపిస్తుందిరా? చూడు ముందుముందు కనిపిస్తుందిలే" అన్నాడు.

కానీ చిత్రంగా చిత్రాంగి మాత్రం ఏ ఏంగిల్లో చూసినా స్పష్టంగా ముప్పైరెండు పళ్ళూ కనిపించేట్లుగా నవ్వుతూ కనిపించింది.

మామగారు కాళ్ళుకడిగే సీన్లో అక్కడ ఎవరి కాళ్ళు ఎవరు కడుగుతున్నారో తెలీకుండా, రెండు కాళ్ళను కడుగుతున్న రెండు చేతులు మాత్రం కనిపించాయి. జీలకర బెల్లం పెట్టేప్పుడు ఎవరివో చేతులూ, తాళి కట్టేటప్పుడు ఒక ముత్తైదువ చీర చెంగూ కెమేరాలో పెళ్ళికొడుకు ముఖానికి అడ్డం వచ్చాయి.


మొత్తానికీ ఏ రకంగా చూసినా, ఆ పెళ్ళిలో చిత్రాంగి పెళ్ళికూతురు అని తెలుస్తుంది గానీ... పెళ్ళికొడుకెవరో మాత్రం ఎవ్వరూ చెప్పలేనంత గొప్పగా వీడియో తీశాడు వీరబాబు.


"ఏరా? ఇది నా పెళ్ళేనా?" అడిగాడు వొళ్ళు మండిన గోవిందం.

"డౌంటేంటి గురూ! చిత్రాంగి చెల్లాయిని చూస్తే, ఆమె భర్తవి నువ్వే కాబట్టి, ఆ పెళ్ళికొడుకు నువ్వేనని ఎవరైనా అర్థం చేసుకుంటార్లే..." అనేసి, "మరి నా పేమెంటు?" అనడిగాడు.

"పేమెంటా? మా మామగారింటికెళ్ళరా. ఆయనిస్తాడు" అంటూ లోపలికి వెళ్ళబోతుండగా, అతని చెయ్యి పట్టుకుని ఆపి–

"అవునూ ఈ రోజు మీ శోభనమా?" అంటూ కెమేరాతో రెడీ అయ్యేసరికి, అక్కడే ఉన్న గోవిందం బామ్మగారు– "ఏరా! పింజారీ వెధవా! పిడతమొహం ఒహటేసుకుని శోభనం ఫోటోలు తీస్తావుట్రా శోభనం ఫోటోలు..." అంటూ ఒక దుడ్డుకర్ర పుచ్చుకుని వెంటపడటంతో, వీరబాబు తన కెమేరాని వదిలేసి, అక్కడ్నుంచి పిక్కబలం చూపించాడు తన 'స్మైల్ ప్లీజ్' స్టూడియోలోకి వెళ్ళి పడేదాకా వెనక్కి తిరిగి చూస్తే ఒట్టు.




## నేటి ప్రేమలు



నాడు...

ప్రేమ కవితల జల్లు....

నేడు...

సెల్లులో సిల్లీ కబుర్లు!


# మాటల్లేవ్! నవ్వులే!!


మన కార్టూనిస్టులు క్యాప్షన్‌లెస్ కార్టూన్లలో కూడా సిద్ధహస్తులు కావాలనే ఉద్దేశంతో ప్రతినెలా 6 క్యాప్షన్‌లెస్ కార్టూన్లకు 200 రూపాయలు చొప్పున బహుమతులు! ఇది పోటీ కాదు! ప్రోత్సాహకం మాత్రమే!!



శ్రీ తోట జగన్నాథరావు, సరోజినీ స్మారకంగా, కార్టూనిస్టు శ్రీ టి.ఆర్.బాబు 3 కార్టూన్లకు & శ్రీ నాగిశెట్టి 3 కార్టూన్లకు ఈ బహుమతులు ఇస్తున్నారు.


## బహుమతి పొందిన కార్టూన్‌లు










































**గమనిక: కార్టూన్లు 10 x 7 సె.మీ సైజులో మాత్రమే పంపవలెను!**

మీ కార్టూన్లు ఈ మెయిల్‌కి ప్రతినెలా 15వ తేదీలోగా పంపండి quitefun.hasyanandam@gmail.com

# మయూరి-మన్మథరావు



శ్రీమతి వరలక్ష్మి గున్నయాచారి
9866069417

**అది రాత్రి పదకొండు గంటల సమయం.**

**మయూరి, తన భర్త రాక కోసం ఎదురుచూస్తూ కొంచెం కోపంగానూ... మరింత చిరాకు పడుతూ ఉంది.**

**ఇంతలో భళ్లున తలుపు తోసుకుంటూ తూలుతూ వచ్చాడు మన్మథరావు లోపలకు.**

**అప్పటికే కాలుగాలిన పిల్లిలా గదిలో అటూ ఇటూ తిరుగుతున్న మయూరికి మొగుణ్ని చూడగానే వళ్ళు మండిపోయింది.**

"ఏం మొగుడువయ్యా!... ఇదేమన్నా బాగుందా? పొద్దున్ననగా వెళ్లిపోయి...రాత్రిళ్ళు ఇలా రోజూ తాగుతూ ఇంటిముఖం పట్టడం... షూటింగులకు కనీసం ఎప్పుడయినా నన్ను తీసుకెళ్లి చూపించావా? ఓ ముద్దూ ముచ్చటా లేదు... ఇన్నేళ్ళ వయసులో మనకా ఇంకా పిల్లలే పుట్టలేదు.... ఇదేమి సంసారం నాయనా?!" అంటూ రెచ్చిపోయి గడగడా మాట్లాడుతుంటుంటే నిజంగానే మన్మథరావుకి భయమేసింది.

మయూరిని చూడగానే మరుక్షణం మత్తు దిగిపోయింది కూడా! వెంటనే తడబడుతూనే- "మయూ...మయూ!" అంటూ దీనంగా పిలిచి ఏదో చెప్పబోయేంతలోనే అతగాడి మాటలకు అడ్డు తగిలి-

"నీవు చెప్పటము, నేను వినటమూనూ....రోజూ ఇదే తంతూ, ఇదే గోల!..."

"అబ్బో! పెళ్లిచూపులకొచ్చినపుడు...మన్మథరావన్న పేరు అనగానే నా చెవులకు ఎంతో మధురంగా వినిపించింది... అయితే, ఎంతో అందగాడని మురిసిపోయాను గానీ, సూటుబూటులో ఉన్న నీ నల్లని రూపం, అందరూ ఏదో విషయం మీద సరదాగా మాట్లాడుకుని నవ్వుకుంటుంటే, ఫక్కున నవ్వే నీ తెల్లనైన పలువరుస-ఇంకా చిన్న చిరుబొజ్జ. సరేలే ఏదో ఉన్నాడులే కాస్త ఒడ్డూ పొడుగూ అని సరిపెట్టుకున్నాను. అందుకు మావాళ్ళు కూడా బుద్ధిమంతుడని సినిమాల్లో కూడా వేషాలు వేస్తాడుట అని చెప్పగానే విని పొంగిపోయాను... బాగా మరిగిన నూనెలో పొయ్యిమీద కళాయి పాత్రలో బూరె బుసబుసమని పొంగినట్లుగా నా రెండు బుగ్గలూ అలాగే పొంగాయి సుమా! అసలు వాళ్ళననాలి... మా వాళ్లిచ్చిన కట్నకానుకలన్నీ ఆ మాయదారి షూటింగులకు, సినిమాలకు తగలెడుతున్నావ్! అసలు నన్నెపుడయినా నీవేసే సిన్మాలకు తీసుకెళ్ళి నాకు చూపించావా?... నీవేసే సిన్మాల పేర్లేంటో కూడా తెలీదు కదయ్యా... నీ సినిమాలు ఎప్పుడు రిలీజయ్యాయి?... ఊళ్ళో ఎప్పుడాడాయి?... జనాలు చూసారా?... ఎప్పుడో అనాదికాలం నాటి వాల్‌పోస్టర్ ఒకటి తెచ్చి నా ముఖం మీద పడేసావ్!" ఇంచుమించు అరుస్తున్నట్లుగానే గుక్క తిప్పుకోకుండా అనడంతో -

"అయిందా నీ సణుగుడు? టి.విలో ధారావాహికంగా ప్రచురిస్తోన్న సీరియల్ లాగుంది నీ వాక్ప్రవాహం." చాలా కూల్‌గా అన్నాడు.

అతడి నిదానం చూస్తే మరింత మండిపోయింది మయూరికి.


"ఏమిటో...ఆ అవతారం?" అని అంటూనే... "మీ నామ నక్షత్రానికా...లేక....పెద్దలు ముద్దుగా పెట్టిన పేరా? ఆ సినిమాల్లో కాలేజీ అబ్బాయి వేషమంటావు. హీరోయిన్‌తో డ్యూయెట్లంటావు. ఇంకా వాంప్ కారెక్టరుతో కుప్పిగంతులు, ఫైట్లు, డాన్సులు... ఇదా నీ భాగోతం?... ఏనాడైనా సంపాదించి నా మొఖాన డబ్బులు ఇచ్చిందిలేదు. పోనీ నీవు సంపాదించిన డబ్బు కానీ, ఎప్పుడయినా చూపించావా?"

ఉరుమురిమి కళ్ళెర్రజేసిన పెళ్ళాన్ని చూసి మన్మథరావు తొట్రుపడ్డాడు. తన విగ్గును మరింత సరిచేసుకుంటూంటే...

"హవ్వ!... ఆ బట్టతలకు మళ్లీ అందమైన విగ్గొకటి. అసలు నాకు తెలీకడుగుతాను. నీవు చెప్పేవన్నీ నిజాలేనా లేక మాయమాటలా?"

ఆమె అనుమానాన్ని చూసి ఇక నటించలేకపోయాడు మన మన్మథరావు.

"మయూ...మయూ డార్లింగ్! అలా అనకే. నాకు చిన్నప్పటినుంచీ సినిమాల్లో వేషాలు






వేయాలని ఉండేది. అయితే అందుకు చదువు కూడా సరిగా చదవక పదవక్లాసు మధ్యలోనే చదువాపేసాను. తర్వాత సినిమా ప్రొడ్యూసర్ల, డైరెక్టర్ల చుట్టూ తిరిగి నాకు తెలిసినాయన ద్వారా చివరకు ఓ చిన్న నిర్మాతను కలిసి నాకేదయినా వేషం ఇప్పించమని ప్రాథేయపడి అడిగితే ఓమారు నా రూపురేఖలు చూసి ‘నీకు ఫైట్లు చేయటం వచ్చా?’ అని అడిగితే... ఆనందంగా ‘వచ్చు!’ అని చెప్పి ఎలాగోలా ఆయనని బతిమాలి ఎంతో కొంత డబ్బిస్తానని ఒప్పించిన మీదట హీరోకి డూప్‌గా అంటే హీరో ఫైట్లు చేసేటప్పుడు అతనికి బదులుగా, నేను చేయాలన్నమాట!... నా చిన్నతనంలో నేను ఆడే ఆటలే నాకిప్పుడు పనికొచ్చాయని తెలిసి... నా సంతోషం ఏమని చెప్పను! ఒక్కోసారి షూటింగులు అవుతున్నప్పుడు సినిమా లాడుతున్నప్పుడు నన్ను నేనే హీరోగా ఊహించుకుంటూ కలలు కంటున్నాను.”

ఒక్క క్షణంఊపిరి పీల్చుకోవడానికి ఆగాడు.

“ఇలా ఇంచుమించు నా ఒడ్డూ పొడుగూ ఉన్న రౌడీపాత్రలకు కూడా డూప్‌గా ఉంటూ ఫైట్లు చేస్తూంటాను. అప్పుడప్పుడు నా సరదా సంతోషం కోసం వాంప్ కారెక్టర్లతో ఫోటోలు తీయించుకున్నాను. ఏదో సరదాగా అందరికీ డబ్బులు ఖర్చుపెట్టి తాగుతాము.” అనంటూ సినిమా కథలా చెప్పి గుక్క తిప్పుకోకుండా గడగడా మాట్లాడి చెప్పాడు.

మన్మథరావు చెపుతున్నదంతా ఆలకిస్తోన్న మయూరికి ఓ పక్క గుండెల్లో రగులు తూనే ఉంది మంట.

ఆమె వాలకం చూసి–‘యీ రోజు జాగరణే’ అనుకున్నాడు మన్మథరావు.

కాసేపటకి తేరుకున్న మయూరి...

ఒక్కసారిగా తెల్లబోయింది.


కంట తడిపెడుతూనే– “సిన్మాలంటూ తిరిగి చివరకు డూప్‌గా చేస్తున్నావా? అరెరె నీ పర్సనాలిటీకి డూపా?! ఎవరయినా డబ్బు లొచ్చే చోట పని చేస్తారు కానీ ఇలా ఎదురు డబ్బులిచ్చి... నీ సరదా సంతోషాలు తీర్చు కుంటారా? పైపెచ్చు తాగుడొకటి?... బాగుందయ్యా చాలా బాగుంది. ఎవరయినా వింటే నవ్విపోతారు!...” చిన్నగా ఏడుపు లంకించుకుంది బొంగురుగొంతుతో.

“ఏ చెయ్యో కాలో విరిగితే నా గతేం కానయ్యా! ఇన్నాళ్ళ మన సంసారంలో వెలగ బెడుతున్నదిదా?” అంటూ మరోమారు లబో దిబోమంది మయూరి.

వెంటనే మన్మథరావు అదాటున మయూరి నడుంమీద చెయ్యేసి అమాంతం దగ్గరకు లాక్కుం టూ చటుక్కున మయూరి పాదాలను తన ఒడిలో పెట్టు కుని మరింత ముందుకు వంగి మయూరి పాదాలను ముద్దు పెట్టుకున్నాడు సినిమాలో హీరో మాదిరి.

**నేటి ప్రేమలు**

ప్రేమికులకు ప్రత్యేక పార్కులు
కట్టించిన వారికే మా ఓట్లు
- ఇట్లు ప్రేమికులు




అతగాడి చర్యలకు కాస్త మెత్తబడిన మయూరి... హారతి కర్పూరంలా కరిగిపోయింది. అయితే మన్మథరావుకి మాత్రం మెడ నరం పట్టేసినట్లయింది. సరిగ్గా అక్కడే అతగాడి మెడమీద చెయ్యేసి ఒకింత హత్తుకో సాగింది. కుయ్యో...మొర్రో మంటున్న మన్మథరావు బాధ అతడికే ఎరుక.

ఏదయితేనేమి మొత్తానికి తర్వాత కాసేపటకి సర్దుకున్నాడు. దీనంగా చూస్తున్న మయూరి వంక చూస్తూ- "నువ్వంటే నాకు చాలా ఇష్టమే. ఒక విషయం చెప్పనా?" అంటూ- "నువ్వు బాగుంటావు కదే! హీరోయిన్ అయితే ఎలా ఉంటుంది?" మయూరి ఏమంటుందోనన్న ఉద్దేశంతో అన్నాడు.

ఒక్కక్షణం ఆలోచించిన మయూరి అదాటున అతడి ఒడిలోనుంచి లేచి-

"ఏ...మి...టీ...! ని...ని...జంగా?" అంది ఆశ్చర్యానందాలతో.

'హమ్మయ్య!' అనుకున్న మన్మథరావు మరింత ప్రోత్సహిస్తూ "రేపే నిన్ను డైరెక్టరు గారికి పరిచయం చేస్తాను." అన్నాడు.

ఒక్కసారిగా తనను తాను అక్కడ ఎదురుగా ఉన్న నిలువుటద్దంలో తన అందాన్ని తనివితీరా చూసుకుని మురిసిపోయింది.

"ఈ ముప్ఫయ్ ఐదేళ్ళ వయసులో హీరోయిన్ వేషమా! బోలెడు టాలెంటుండాలి కదా!' కవ్వింపుగా అడిగింది.

"నీ వంపుసొంపులు - నిగారింపు అలానే ఉన్నాయే." మరింత కవ్వించాడు.

ఓ మంచిరోజు చూసి స్టూడియోలోకి అడుగు పెట్టింది చక్కగా ముస్తాబయి.

డైరెక్టరు మయూరిని చూసి-

"అందంగానే ఉన్నావమ్మా. అయితే మా హీరోలు షూటింగ్‌లో ఉన్నారు. కాల్షీట్లు ఇవ్వ లేదు."

"వేరే హీరోతో చేస్తాను తప్ప ఆయన గారితో కాదు!" అంది. మన్మథరావు ఉడుక్కున్నాడు.

డైరెక్టరు- "ఈలోపున వేరే హీరో కోసం ప్రయత్నిస్తాను. ఓ నాలుగు రోజుల్లో రండి!" అని చెప్పాడు.

నాలుగురోజుల తర్వాత వెళ్ళారు ఇద్దరు.

సన్నగా రివటలాగున్న ఓ ఇరవై ఆరేళ్ళ కుర్రాడిని చూపించి"ఇతడే హీరో!" అన్నాడు.

అతన్ని చూసాక, మయూరి ఒక నిర్ణయానికి వచ్చినదానిలా అప్పుడంది-

"నేనే హీరోతోనూ సినిమాలు చేయను... నా మొగుడే నా హీరో..." అంటూ మన్మథరావును వెంటేసుకుని ఇంటికి తీసుకుపోయింది. డైరెక్టరు అవాక్కయ్యాడు.


మన్మథరావు చక్కగా ఆరాధనగా మయూరిలోని గృహిణిని చూస్తున్నాడు.



# కరోనా కామెడీ

Bayadsa


"యువరాణీ కంట తడి పెడుతున్నారెందుకూ?"
"స్వయంవరంలో మాస్క్ ధరించిన వీరుడి మెడలో దండ వేసి భర్తగా స్వీకరించారుగా మన యువరాణీ...
ఆ వీరుడికి ఎత్తుపళ్ళంట. పాపం."





"మహా మంత్రీ, మన శత్రురాజు సేనలంతా ఒక్కరూ మిగలకుండా వల్లకాటికి పోయారట కదా... నిజమేనా?"
"ఔను ప్రభూ! మన చెరసాలలో కరోనా జబ్బు పడిన ఒక ఖైదీని విడుదల చేశాంగా... వాడు శత్రురాజు సేనలో చేరాడట ప్రభూ!"


"సంశయం దేనికి రాణీ?"
" మన్నించండి నాథా... శయన మందిరంలో కూడా మాస్కు ధరించాలంటే నావల్ల కాదండీ!!"





" ఏవంటున్నాడేం మన చిరంజీవి?"
"బూస్టర్ డోస్ వేసుకోపోతే, మనిద్దరినీ వృద్ధాశ్రమంలో చేరుస్తాడట నాథా...
మన సుపుత్రుడు!"

"ఏం తప్పు చేశాడని వీడికీ శిక్ష?"
"మాస్కు లేకుండా వీధుల్లో తిరుగుతుంటే...
పట్టుకున్నాం!"





# నెల నెలా నవ్వుల వెన్నెల





**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం మీద** హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- లవ్-లైఫ్


















డబ్బువుంటే చాలదు. కాస్త అలా మనసు నిండా ప్రేమ వుండాలి!!
DREAMS PARK
ప్రదీకరాజు



ప్రేమించమన్నాడు..కానీ ప్రేమించకుంటే చంపేస్తా అన్లేదని ఆ రాజాని ప్రేమించాకే...
Bogarzu


ముందే చెబుతున్నా.. మా అత్తగారి వూరు, మీ అత్తగారి వూరు ఒకే చోట ఉన్నాయని, మన పాత 'లవ్ అఫైర్స్' నెమరేసుకుందా మంటూ ఫోన్ చేసి రా..రా అంటే కుదరదు మొహాన్, ఇదే లాస్ట్!!
park zone
తోపల్లి ఆనంద్


పెళ్లికి ముందు
పెళ్లైన తర్వాత
కొన్నేళ్లకి
ముసలి తనంలో
100
90
80
70
60
50
లవ్ లైఫో మీటర్ ఆవిష్కర్త ప్రేమానంద్ గారికి సన్మానం
Sridhar


నేను తెలుగులో తప్పాను నీకు తెల్సుగా! ఊస్సయెట్టొద్దులే. నువ్వు పాడేసెయ్!!
Sitaram...




మా లవ్ మ్యారేజ్ కి సాక్షులుగా లవర్స్ పార్క్ లో శనక్కాయల అమ్మేవాడ్ని, ఐస్ క్రీం అమ్మేవాడ్ని తేసుకొచ్చాం సరిపోద్దా సార్..!!
రిజిస్టర్ ఆఫీస్
అయ్యప్ప


నా లవ్ లైఫ్ చేదుజ్ఞాపకాలనే మిగిల్చింది.అందుకే నా ఈ దేవదాస్ వైన్స్ లో భగ్నప్రేమికులకు డిస్కౌంట్ రేట్స్ తో ఊరట కల్గిస్తుంటాను...
DEVADAS WINES
siva prasad

# బారుబలి



బుద్ధవరపు కామేశ్వరరావు
9848047322

**"బారూ... బారూ! ఈ రోజు ఆఫీసు నుంచి కొంచెం ఆలస్యంగా రావడానికి కారణం ఏమిటంటే..." భార్యకి చెప్ప బోయేడు మిత్రులంతా ముద్దుగా 'బ్రాందీ' అని పిలుచుకునే బ్రాంతావఝుల దీపక్ మూర్తి.**

**"ఛీ! నన్ను 'బారు' అని పిలవొద్దని ఎన్నిసార్లు చెప్పాలి? నాకు ఆ పేరంటేనే అసహ్యం. నా పేరు 'బాల రుక్మిణి'. వీలైతే బాల, లేకపోతే రుక్మిణీ అని పిలవండి. అంతే కానీ 'బారు' అని పిలవొద్దు. నాకు తెలుసు, మీరు ఆఫీసు అయిన తర్వాత ఆ అజంతా 'బారు' కి వెళ్లి వచ్చారని" బ్రాందీని పట్టు కొని కడిగేసింది 'బారు'.**

"అది కాదు బారూ... మా ఆఫీసు పక్కనే 'బారు' ఉన్న మాట నిజమే. కానీ, నాకు తాగుడు అలవాటు లేదని నీకు చాలా సార్లు చెప్పాను. ఆఫీసు నుంచి ఆలస్యంగా వచ్చిన ప్రతీసారీ నేనేదో 'బారు'కి వెళ్లి వచ్చినట్టుగా ఇలా డ్రగ్ ఎంక్వయిరీ చేయడం భావ్యమా? అసలు సాయంత్రం ఆ 'బారు' దగ్గ..." తలవంచుకొని చెప్పబోయేడు మూర్తి.

"ఛస్...ఆలస్యంగా వచ్చినప్పుడు ప్రతీసారీ చెప్పే ఇలాంటి కథలు నాకు కాదు తెలుగు టీవీ సీరియల్ నిర్మాతలకు చెప్పండి. పాపం, వాళ్లు కథలు దొరక్క ఉన్న కథనే జీళ్లపాకంలా సాగదీస్తున్నారుట. అయినా, గుమ్మంలో నిలబడి ఏమిటా నేల'బారు' చూపులు. లోపలికి తగలడి, టేబుల్ మీద మీ పిండం ఉంది పెట్టుకొని తినండి, అదే... మీకోసం ఉప్పుడు పిండి ఉంది పెట్టుకుని తినండి. నేను పడు కుంటున్నా!" 'బ్రాందీ'ని ఉతికేసి, బెడ్‌రూమ్‌లోకి వెళ్లిన 'బారు', తలుపులు మూసేసింది.

✦ ✦ ✦

"బారూ... 'బారూ'! అసలు నిన్న రాత్రి 'బారు' దగ్గర...." పొద్దున్నే లేచి పేపరు చదువుకుంటున్న తన వద్దకు, కాఫీతో వచ్చిన భార్యా మణికి ఎంతో ఉత్సాహంగా చెప్పబోయేడు మూర్తి.


"ఛత్! మళ్లీ పొద్దున్నే మొదలెట్టారా... ఆ దిక్కుమాలిన 'బారు' అనే పేరు అంటేనే నాకు ఎలర్జీ అని ఎన్నిసార్లు చెప్పాలి? సరేగానీ, ఈ రోజు పనిమనిషి రాదుట. కింద సూపర్‌బజార్‌కి వెళ్లి రెండు విమ్ 'బారు' సబ్బులు తెచ్చుకోండి, గిన్నెలు తోముదురు గాని!" వెర్రిచూపులు చూస్తున్న బ్రాందీని పట్టించుకోకుండా 'బారు' జడను తిప్పుకుంటూ లోపలకి పోయింది 'బారు'.

✦ ✦ ✦

"బారూ!... సారీ బాలా! అసలు నిన్న రాత్రి 'బారు' దగ్గర ఏం..." మళ్లీ చెప్పబోయేడు మూర్తి, టిఫిన్ తినడానికి టేబుల్ వద్ద కూర్చుంటూ.

"చూడండి! నాకేమీ చెప్పనక్కర్లేదు. ఒకవేళ మీరు చెప్పినా అది నేను నమ్మను. ఎందుకంటే నమ్మడానికి మీరు కేవలం 'బ్రాందీ' గారే కానీ గాంధీగారు కాదని గుర్తుపెట్టుకోండి. అది సరేగానీ, ఈ సేవ సెంటర్‌లో ఆధార్ కార్డులు ఇస్తున్నారుట. ఇప్పటికే జనం 'బారు'లు తీరి ఉన్నారుట. ఈ రోజైనా వెళ్లి తెచ్చుకుని చావండి!" బ్రాందీని పట్టుకుని వాయించేసింది 'బారు'.

✦ ✦ ✦




"బా.... సారీ... బా.... అసలు నిన్న రాత్రి 'బారు' దగ్గర ఏం జరిగిం..." ప్రసన్నంగా ఉన్న 'బారు' మొహం చూసి, మళ్లీ చెప్ప బోయేడు మూర్తి... ఈ సేవ కేంద్రం నుంచి వచ్చి... అన్నం తినడానికి టేబుల్ వద్ద కూర్చుంటూ.

"నా మనసేం బాగాలేదు... కేవలం సాం'బారు' ఒకటే పెట్టాను. కిక్కురు మన కుండా తిని పండుగ చేసుకోండి" రుసరుస లాడుతూ విసవిసా నడుచుకుంటూ వెళ్లి పోయింది 'బారు'.


✦ ✦ ✦

"బారూ... బా... అసలు నిన్న రాత్రి 'బారు'

వద్ద ఏం జరిగిందంటే...” సాయంత్రం టీవీ చూస్తున్న తన వద్దకు, టీ కప్పుతో వచ్చిన భార్యామణికి ఆఖరి ప్రయత్నంగా చెప్పబోయేడు మూర్తి.

“ఈ రోజు మా అన్నయ్యకి, ఆయన దగ్గర జూనియర్లుగా పనిచేసిన అడ్వకేట్లందరూ కలిసి, కోర్టులోని 'బారు' అసోసియేషన్ హాలులో సన్మానం చేస్తున్నారుట... వెళ్లి చూసి సిగ్గు తెచ్చుకోండి!” దురుసుగా చెప్పింది.

“అదేమిటి? మరి సిగ్గు తెచ్చుకోవడానికి నువ్వు రావా? సారీ... అదే..... సన్మానం




చూడడానికి నువ్వు రావా ??” తడబడుతూ అడిగాడు మూర్తి.

“సర్లెండి! మీతో రావడం కన్నా, క్రో'బారు'తో తల గోక్కోవడం బెటర్!” ఏమాత్రం తగ్గని కోపంతో...నేలను బలంగా తన్ని సీన్ లోంచి నిష్క్రమించింది 'బారు'.

✦ ✦ ✦

“బారువాళ్ల అన్నయ్యకు 'బారు'లో సన్మానం అయితే, దానికి 'బారు' రాకుండా నేనొక్కడినే ఎందుకు వెళ్తాను? నా మాట 'బారు' విననప్పుడు... 'బారు' మాట నేనెందుకు వినాలి? అరె... అసలు నే చెప్పేది కొంచెం విని తగలడాలి కదా! అసలు ఏమీ వినకుండా– 'బారు'లో మందు కొట్టినట్టు అలా మీద పడి కరిచేస్తే ఎలా?

సినిమాల్లోనూ, తెలుగు టీవీ సీరియల్లులోనూ ఇలాంటివి చూస్తాం. హీరో 'అసలేం జరిగిందంటే?...' అని చెప్పబోతాడు... నిజంగా ఓ రెండు నిమిషాలు హీరో చెప్పేది ఏమిటో... ఆ హీరోయిన్ వింటే కథ అక్కడితో అయిపోతుంది. కానీ, సినిమా వాళ్లైతే ఓ గంట, టీవీ వాళ్లైతే ఓ సంవత్సరం పాటు సాగదీయడం కోసం ఓ సీన్ క్రియేట్ చేసి, హీరోయిన్ చేత 'మీరేం చెప్పనక్కరలేదు. నాకంతా తెలుసు' అని చెప్పించి కథను పొడిగించుకుంటూ పోతారు. కానీ ఇది జీవితం. అసలు తను చెప్పదలచుకొన్నది ఏమిటి?

'బారూ...బారూ! అసలు నిన్న రాత్రి 'బారు' దగ్గర ఏం జరిగిందంటే... ఆఫీసు నుంచి వస్తుంటే, 'బారు' వద్ద నాకు ఓ వంద రూపాయల నోట్ల కట్ట దొరికింది. పాపం... పోగొట్టుకున్న వాళ్లు ఎవరైనా వచ్చి అడిగితే ఇచ్చేద్దాం అని ఓ గంట సేపు ఎదురు చూసాను. ఎవరూ రాలేదు. అందుకే ఇంటికి రావడం ఆలశ్యం అయ్యింది...

ఆ 'బారు' వద్ద దొరికిన పదివేలుతో నువ్వు మల'బారు' గోల్డు షాపు కెళ్లి ఏదైనా కొనుక్కో అని చెబుదామనుకుంటే... అసలు విని చావదే.... పైపెచ్చు నేను 'బారు' అనే మాట వాడకూడదుట. ఆ మాటంటే తనకు ఎలర్జీ అట.

తను మటుకు నేల'బారు'... విమ్ 'బారు'... సాం'బారు', క్రో'బారు' అంటూ బోల్డు సార్లు బోల్డు 'బారు'లు మాట్లాడొచ్చా?

కాబట్టి, ఆ పదివేలు ఇలాంటి చౌక'బారు' మనస్తత్వం ఉన్న 'బారు'కు ఇవ్వడం కన్నా, కష్టాల్లో ఉన్న తన స్నేహితుడు 'బారు' గాడుకి అదే బాలాంత్రపు రుక్మాంగదరావు గాడికి ఇస్తే కొంచెం పుణ్యమైనా వస్తుంది!'

...అని మనసులో అనుకుంటూ, కోపంగా భార్య 'బారు' వైపు చూసి, బావగారి 'బారు' వైపు కాకుండా, మిత్రుడు 'బారు గాడి ఇంటి వైపు కదిలాడు బ్రాందీమూర్తి.

## నేటి ప్రేమలు



ఒక్క తులసి దళంతో
తూచడానికి, నేటి ప్రేమ
నిస్వార్థ ప్రేమ కాదు.
బోలెడు క్రెడిట్ కార్డులు కావాలి.




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె. ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే యిచ్చి ఇందు పెళ్ళి చేయాలనుకుంటుంటాడు. ఆంధ్ర కుర్రాడు చందుని ఇష్ట పడుతుంది ఇందు.

**ప్రస్తుతం...**

**"అసలు మీ నాన్నగారి పూర్వీకులది..తెలంగాణా కాదు. ఆంధ్ర!"అంది సంజీవని.**

**"వాట్!"**

**"ఔను."**

**"మరి, నాన్న ఇప్పుడు ఆంధ్ర-తెలంగాణ అంటూ ఎందుకిట్లా చేస్తునారు?"**

**"అది చెప్పాలంటే వందేళ్ళు వెనక్కి వెళ్ళాలి,"అంది సంజీవని.**

**"చెప్పు,"అంది ఇందు ఆసక్తిగా.**

✦ ✦ ✦


(చదువరీ,100 ఏళ్ల క్రితం కామెడీగా జరిగిన సీరియస్ కామెడీ సంఘటనలు...కామెడీగా ఎలా ట్విస్ట్ అయ్యాయో... సుబ్బు, చందు, ఇందు కథలు ఎలా ముడిపడి ఉన్నాయో తెలుసుకోవాలంటే... ఇందు-చందు నవ్వుల విందు కథలో... 100 ఏళ్ళు వెనక్కి వెళు తున్నాం.. సంచీలో ఓ నాలుగు జతల బట్టలు సర్దుకుని, సిద్ధమవండి. - రచయిత)

*(కథలో అన్ని మలుపులకు కారణమైన మహా మలుపు కోసం 100 ఏళ్ళ వెనక్కి వెళ్దాం)*

1922, భారతదేశాన్ని బ్రిటీష్ వారు పాలిస్తున్న కాలం. కాకినాడ పోలీస్ శాఖలో పని చేస్తున్న సుబ్బారావు... విశాఖపట్నం పోలీస్ శాఖలో పనిచేస్తున్న అప్పన్న నాయుడు... పదిహేను రోజుల ట్రైనింగ్ కోసం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతానికి వచ్చారు.

అది కూడా, రవాణా వసతులు సరిగ్గా లేని ఆ రోజుల్లో... ఒళ్లంతా తుక్కుతుక్కైపోయేలా సుదూర ప్రయాణం చేసి వచ్చారు.

ట్రైనింగ్ కోసం మొత్తం 120 మంది మెరిక ల్లాంటి పోలీసులను ఎన్నుకొని మరీ ఆంధ్ర ప్రదేశ్ నలుమూలల నుండి పంపింది బ్రిటీష్ ప్రభుత్వం.




వచ్చినవారికి, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో టెంట్స్ వేసి, వసతిఏర్పాటు చేసారు.

వరసగా 120 మంది నిలబడి, గ్రౌండ్‌లో వారి వివరాలు నమోదు చేయించుకుంటు న్నారు.

"నా పేరు సుబ్బారావండీ, ఆయ్. కాకినాడ అండీ, గోదావరి జిల్లా, మరి మీదో?"

"నా పేరు అప్పన్న నాయుడండీ. విశాఖ పట్టణం జిల్లా... ఎలగొచ్చారేటి?"అన్నాడు.

"అబ్బో! ఏం చెప్పమంటారు లెండి. అదో పెద్ద ప్రహసనం!" అన్నాడు సుబ్బారావు.

"ఈ ట్రైనింగ్ ఎందుకేటి?" అన్నాడు అప్పన్న.

"ఏమోనండీ! నాకూ తెలీదు... కలెక్టర్ల ఆర్డర్స్ అని మా పై అధికారి చెప్పారు... వచ్చాను."

"నేనూ అంతే!" అన్నాడు అప్పన్న.

ఇద్దరూ టెంట్‌మేట్స్‌గా... ఉండడంతో స్నేహితులయ్యారు.

బొంబాయి నుండి వచ్చిన బ్రిటీష్ పోలీస్ ఉన్నతాధికారులు, సైన్యంలో పని చేసి రిటైర్ అయిన అధికారులు వీరికి అక్కడ ట్రైనింగ్ ఇస్తారు.

మొదటి రోజు... అందరికీ డిప్ప కటింగ్ కొట్టించి... క్యాంప్ నియమ నిబంధనలు చెప్పారు.

ఆ రోజు రాత్రి అందరూ భోజనాలు చేస్తూ... తమకు ఈ ప్రత్యేకమైన ట్రైనింగ్ ఎందుకిస్తున్నారో చర్చించుకుంటున్నారు.

కానీ, ఒక్కరికీ అర్థం కావడం లేదు.

సుబ్బారావు, అప్పన్న నాయుడు ఓ చోట కూర్చొని తింటుంటే... వారికి కాస్త దూరంలో వంటవాళ్ళు తింటున్నారు.

"సికింద్రాబాద్‌లో ఏం ఉన్నాయి?" అడి గాడు సుబ్బారావు ఓ వంట మనిషిని.

"కుచ్ భీ నహీ హై!" అన్నాడతను.

"ఓ! మీరు ముస్లీంలా?..." అడిగాడు సుబ్బారావు.

**నేటి ప్రేమలు**



**వేగం మితిమీరితే**
**యాక్సిడెంట్ ఖాయం....**
**వాహనానికైనా....**
**ప్రేమకైనా!**

"నహీఁ! హం హిందూ హై! మేరా నాం వెంకటేశ్ ఉండాది!" అన్నాడతను.

హైదరాబాద్ ప్రాంతాం మొత్తం, నిజాం–స్టేట్‌గా పిలవబడుతున్న ప్రాంతంలో ఉంది.

హైదరాబాద్‌కు, సికింద్రాబాద్‌కు మధ్యలో హుసేన్ సాగర్ చెరువు. దాని మీద ట్యాంక్ బండ్ వంతెన ఉన్నాయి.

"హైదరాబాద్‌లో ఏం ఉన్నాయి?" అడిగాడు నాయుడు.

"అంటే ఖానే కేలియే నా?" అన్నాడు ఇంకో వంట మనిషి, రమేష్ యాదవ్.

"నహీఁ! చూడడం కేలియే..." అన్నాడు నాయుడు.

అప్పన్న తనను గేలి చేస్తున్నాడేమోనను కున్నాడు యాదవ్. కానీ, భాషలో తేడా అని గ్రహించి, సరదగా నవ్వి... సమాధానం ఇచ్చాడు– "ఓహ్, సుడనేకెనా?"

"సుడనీకెనా అంటే ఏటి?..." అన్నాడు అప్పన్న.


యాదవ్ సమాధానం చెప్పేలోపు, సుబ్బారావు అన్నాడు– "అవును. చూడడానికే!"

"చార్మినార్, గోల్కొండఖిలా...ఇంకా బాగు లుండయ్!" అన్నాడు యాదవ్.

"బాగులు అంటే..." ఈసారి సుబ్బారావు అడిగాడు.

"అదే సాబ్!... బడే బడే పేడ్ రహతా హైనా?" అన్నాడు వెంకటేష్.

ఇద్దరూ అర్థం కానట్లు చూసారు.




యాదవ్ నవ్వి–"అదే సాబ్! పెద్ద పెద్ద చెట్లు ఉంటై కదా?" అన్నాడు.

"ఓహ్!...తోటలు అయ్యుండొచ్చు?..." అన్నాడు సుబ్బారావు.

హైదరాబాద్ ప్రాంతం నిజాం రాజు ఆధీ నంలో ఉండడంతో, పూర్తిగా అన్ని పాఠశాల ల్లో ఉర్దూ రాజభాషగా ఉంది. వరంగల్ నుండి వచ్చిన వెంకటేష్, రమేష్ ఇద్దరూ కష్టపడి పని చేస్తారు.

"మాకు ఆదివారం సెలవు. రెండు ఆది వారాలు ఉంటాం కదా! హైదరాబాద్‌లో ఏమైనా చూసి, షాపింగ్ చేద్దామని అనుకుం టున్నాం. అక్కడ తిరగడం సులభమేనా?" అడిగాడు సుబ్బారావు.

సుబ్బారావు చెప్పింది రమేష్‌కు బాగానే అర్థం అయ్యింది.


"సాబ్... మీకీ ట్రైనింగ్ ఎట్ల ఉంటాదో, ఎప్పుడు ఏం చేస్తారో మాకు తెలుసు సాబ్! హమారా కాం యహా హీ హై నా! మీరు ఇత్వార్ సుబాహ్ నాస్తా చేశి, రోడ్డు తాన ఉండండి సాబ్! యహా సే, ఆప్ చార్మినార్ యా గోల్కొండా జానే కే లియే తాంగా మిల్తా హై. చార్మినార్ కో చార్ అనా, గోల్కొండా కో ఆఠ్ అనా!" అన్నాడు రమేష్.

అప్పన్న సుబ్బరావు వంక అర్థం కానట్లు చూసాడు.

"నాయుడు గారు, నాకు కొన్ని పదాలకు అర్థం తెలీదు గానీ, భావం మాత్రం అర్థం అయ్యింది... ఆదివారం ఉదయం మనం అల్పాహారం తిని... రోడ్డు దగ్గర నిలబడితే, గుర్రపు బళ్లు ఉంటాయట. చార్మినార్‌కు నాలుగణాలు, గోల్కొండకు ఎనిమిదణాలు తీసుకుంటారట!..." అనువాదం చేసాడు సుబ్బారావు.

అప్పన్న, సుబ్బరావు వంక మెచ్చుకోలుగా చూసి– "హైదరాబాద్ ప్రాంతంలో సెక్యూ రిటీ గట్రా ఎలా ఉంటుందో కనుక్కోండి! అసలే ముట్నూరి కృష్ణారావుగారి కృష్ణా పత్రికలో నిజాం ప్రాంతంలో భద్రత గురించి కొన్ని షాకింగు వార్తలు, వ్యాసాలు చదివి ఉన్నాను!" అన్నాడు అప్పన్న.

సుబ్బారావు, రమేష్ వంక తిరిగి– "అక్కడ



## తెలుగు సొగసు అంతర్జాల పత్రిక ఆధ్వర్యంలో
## తోట మునస్వామి రెడ్డి గారి స్మారక ఉగాది కథల పోటీ

అంశం ఏదైనా పర్వాలేదు.
కథ నిడివి 3 పేజీలు మించకూడదు.
కథ ఎంపిక విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం.
ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు, వాదోపవాదాలకు తావు లేదు.
కథల సాఫ్ట్ ఫైల్స్ (యూనీకోడ్ లో)
telugusogasu.poteelu@gmail.com కు పంపాలి.

**బహుమతుల వివరాలు**
ప్రథమ బహుమతి : రూ.1200/
ద్వితీయ బహుమతి : రూ.800/
తృతీయ బహుమతి : రూ.500/
ప్రత్యేక బహుమతులు : 8
(ఒక్కో కథకు రూ. 300/-)

**కథలు చేరవలసిన చివరి తేది మార్చి 10-2022**


సెక్యూరిటీ ఎలా ఉంటుంది?"అన్నాడు.

రమేష్ పకపక నవ్వాడు.

"ఏం? ఎందుకు నవ్వుతున్నావ్?" అన్నాడు సుబ్బారావు.

"సాబ్! ఆప్ పోలీస్ వాలే హై!..." గుర్తు చేసి మరీ మళ్ళీ నవ్వాడు రమేష్.

సుబ్బారావు కూడా నవ్వి- 'పోలీసులం ఐనా... ఇన్సాన్లమే కదా?" అన్నాడు.

"ఇన్సాన్లు అంటే?" అడిగాడు అప్పన్న.

"మనుషులమని అర్థం అప్పన్న గారు!" అని సుబ్బారావు రమేష్ వంక తిరిగాడు.

రమేష్ కాస్త వివరంగా చెప్పాడు- "సాబ్! ఆప్ పైసే జాంగా మే రఖ్నా..."

వెంటనే సుబ్బారావు,అనువాదం చేసాడు-

"మీరు పైసలు డ్రాయర్లో పెట్టుకోండి."


"అదేటి సుబ్బారావుగారు... డ్రాయర్ అంటే టేబుల్ సొరుగు కదా? ఇక్కడ టేబుల్ ఎక్కడ ఉంటుంది? ఐనా టేబుల్ డ్రాయర్లో ఎందుకు?" అడిగాడు అప్పన్న.

"డ్రాయర్ అంటే అదొక్కటే కాదండీ... ప్యాంట్ లోపల రక్షణకవచంగా వేసుకుంటామే దాన్ని కూడా డ్రాయర్ అంటారు ఈ ఇంగ్లీష్ వారు!"

"ఓహ్! అంగవస్త్రమా? నేను లంగోటిలా కట్టుకుంటానండీ... అందులో డబ్బు ఎలా దాచుకు చచ్చేది? ఏటో!" అన్నాడు అప్పన్న.

"మనం ఏం చేయాలో తర్వాత విచారిద్దామండీ... ముందు హైదరాబాద్‌లో తిరిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, చేయవలసినవి ఏమిటో, చేయకూడనివి ఏమిటో కనుక్కుందాం!" అన్నాడు సుబ్బారావు.

"సరే కానివ్వండి..." అన్నాడు అప్పన్న.




సుబ్బారావు, రమేష్ వైపు తిరిగి-

"ఆ తర్వాత?"

రమేష్ కొనసాగించాడు-

"చార్మినార్ కే గల్లీయోం మే షాపింగ్ ఉంది. వాల్లు చే రూపయా అంటే, ఆప్ దో రూపయా బోల్నా హై. కోషిష్ కర్నా. తీన్ రూపయాకో లేనా. వో, ఏక్ రూపయా బోలే తో, ఆప్ ఆఠాణా బోల్నా.... బారానా కో లేనా."

"చార్మినార్ గల్లీలలో షపైంగ్ ఉందట. అక్కడ వ్యాపారస్తులు ఏ వస్తువుకైనా సరే, ఆరు రూపాయలు చెబితే, మనం రెండు రూపాయలు అని అడగాలట. చివరకు మూడు రూపాయలకు తీసుకోవాలట... అలాగే ఒక రూపాయి వస్తువును, ఎనిమిది అణాలకు అడగాలట. చివరకు పన్నెండు అణాలను సరే చెప్పాలట!' 'అని సుబ్బారావు అప్పన్నకు చెప్పి, రమేష్ వైపు తిరిగి,

"కోషిష్ అంటే క్యా ఉండాది హై??" అన్నాడు. **(సశేషం)**



**నేటి ప్రేమలు**

ప్రతి వాడు మనసిస్తాను
అంటాడు...
అదెక్కడుంటుందో
ఎవడికీ తెలీదు!

# నా పాట పంచామృతం



పరిమళ కళ్యాణ్
9000139756

"పాడమని నన్నడగ వలెనా పరవశించి పాడనా!...."

"వద్దే! ఇప్పుడు నిన్నెవరు పాడమనలేదు. ఆపవే బాబు!!"

"ఎవరో రావాలీఈఈఈ... ఈ వీణను సవరించాలి..."

"ఎవ్వరూ రారు లేవే ఆపు నీ గాన కచ్చేరి!"

ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్... ట్రాం........గ్!

"ఏమైందే? ఏమిటా సౌండూ?"

"అబ్బే ఏం లేదండి,...తీగ తెగిందండీ హాంతే!"

"బట్టల తీగేనా! నీకెన్ని సార్లు చెప్పాను అలా బట్టలు పిండకుండా దండేల మీద వెయ్యకే అని... ఆగు వస్తున్నా!!"

"అబ్బా! అది కాదండి ఓసారి ఇటురండి..."


"ఆс...ఆс... వస్తున్నా... అయ్యో! అయ్యో... ఇదేంటే ఇలా వీణ తెగ్గొట్టేసావ్?"

"నేనేం చెయ్యలేదండీ... వాయిస్తుంటే అదే తెగిపోయింది!"

"ఏడిసినట్టు ఉంది. అయినా నీకు వీణ వాయించటం రాదు కదే? అయినా హయ్యో! ఇది మా నాయనమ్మ వీణ. ఆవిడ చూసిందా నిన్ను నన్ను చంపేస్తుంది. ఆవిడకసలే ఈ వీణ అంటే ప్రాణం! చచ్చేంత పిచ్చి... మా చిన్నప్పుడు ఎవ్వరినీ ముట్టుకొనిచ్చేది కాదు. ఇప్పుడు దాని గతి ఇలా అయ్యిందంటే చూసి తట్టుకోగలదా ఆవిడ? అయ్యో... నాయనమ్మ!"

"చాల్లే ఊరుకోండి! ఎప్పుడో పదేళ్ల క్రిందట పోయినావిడ ఇప్పుడు వీణ తీగ తెగిపోతే ఏం చేస్తుందండి మీ పిచ్చి గానీ..."

"ఆవిడ సంగతి నీకు తెలియదు! ఆవిడ చచ్చినా ఆత్మలా మారి



ఈ వీణ చుట్టే తిరుగుతూ ఉంటుంది. ఎప్పుడు ఎవరు ఈ వీణ ముట్టుకున్నా షాక్ కొట్టినట్టు అవుతుందే. మరి అసలు ఈ వీణ నీ దాకా ఎలా వచ్చిందో?... నిన్నెలా ముట్టు కోనిచ్చిందో?! ఆc... అదుగో ఆవిడ ఫోటో చూడు అప్పుడే ఫేసులో ఎక్స్‌ప్రెషన్స్ ఎలా మారి పోయాయో!... ఎంత కోపంగా చూస్తోందో చూడు నా వంక గుర్రుగా!... నాయనమ్మో నాకేం తెలీదు గాక తెలీదు... అంతా ఇదుగో దీని పనే!"

"అబ్బా! ఊరుకోండి మీరూ మీ వేషాలు... ఆవిడ ఫోటో బాగానే ఉంది. మీకేదో అయినట్టుంది. ముందు డాక్టర్కి చూపించుకోండి. తర్వాత నా మీద అరుద్దురు కానీ..."

"ఒసేయ్ ఆపవే! టాపిక్ డైవర్ట్ చెయ్యకు. అయినా ఈ వీణ నీకు ఇప్పుడెందుకు కావాల్సి వచ్చిందే?... ఆ రాగం ఏంటి ఆ వీణ వాయించటం ఏంటి? ఏదో వడ్రంగి పని చేస్తున్నారేమో పక్కింట్లో అనుకుని చచ్చాను నేను. ఇదంతా నీ అఘాయిత్యమే అన్నమాట."

"ఛ! ఊరుకోండి... మీ సరసాలు... జోకులు బాగానే వేస్తున్నారు... ఛీ పోండి!"

"జోకులా?! నా బొందా? అసలింతకీ నువ్విప్పుడు ఆ వీణ మీద ఎందుకు పడ్డావో అది చెప్పవే!"

"ఓహ్ అదా?! అదీ... అదీ ఏం లేదండి..."

"నీ నాన్చుడు ఆపి ముందు చెప్పవే..."

"అదీ మా ఫేసుబుక్కు ఫ్రెండ్స్ అందరూ ఎవరి టాలెంట్ వాళ్ళు వీడియో తీసి పెడుతున్నారు. అంతే కాదు ఈ మధ్య నేను 'నేనూ నా వీణ' యాప్‌లో చేరాను. మా టాలెంట్‌తో ఓ కొత్త యూట్యూబ్ ఛానెల్ పెట్టాలని చూస్తున్నాం... ఈ మధ్య అందరూ వీణ, పాటలు, డాన్స్, పెయింటింగులు, క్రాఫ్టులు అన్నీ వీడియోలు తీసి పెడుతున్నారు. అందుకే నేను కూడా ఏ మాత్రం తీసిపోలేదు అని ఈ వీణ వాయించటం నేర్చుకుని వీడియో పెడదామని..."

"హతవిధీ! ఎంత ప్రమాదం తప్పిపోయింది! దేవుడా నువ్వున్నావు!! ఉన్నావు అంతే!!!"

"ఏమైందండీ?... ఎవరికేం ప్రమాదం తప్పింది ఇప్పుడు?"

"హ!... అదే నీ వీడియో చెయ్యక ముందే వీణ తెగి పోయింది కదే! నువ్వే కనుక వీడియో చేసి పెట్టి ఉంటే ఎన్ని ప్రాణాలు గాల్లో కలిసిపోయేవో? అందుకే అన్నాను."


"ఆc...???!!!"

# పుస్తక మహోత్సవంలో కార్టూన్ల కదంబం












Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

# PRIYANKA PANDA
DESIGNER STUDIO

## MEN

*Sherawani, suits,*
*blazers, tuxedo, shirts,*
*trousers, kurtas,*
*digital printed t-shirts*

## WOMEN

*Lehangas, blouses,*
*aari / maggam work,*
*long frocks, wester wear,*
*sarees, shararas,*
*palazzo, culottes*






**Designing & Stitching**





Priyanka Panda Designer Studio, Plot No-173, OU Colony, Shaikpet, Manikonda Road,
Hyderabad-500 008
Call: +919959222411. email: labelpriyankapanda@gmail.com

Hasyanandam February-2022. RNI No. APTEL 08387/01/1/2003-TC



చవకబారు వస్తువులు విలువైనవి కావు...
విలువైన వస్తువులు చవకగా ఉండవు!!

Jaguar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548